## శ్రీతేజ్ ను బతికించాలనేదే మా తాపత్రయం



**రాష్ట్ర ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపై వ్యక్తిగత కక్షలు లేవని అన్నారు.

2లో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 23, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# అడ్డగోలు అనుమతులతో ..
# 5వ షెడ్యూల్‌కి తూట్లు

సమతా జడ్జిమెంట్‌ని ఇసుకలో సమాధి చేస్తున్నది ఎవరు..?

ప్రజా ప్రభుత్వంలో ఆదివాసి చట్టాలకు ఎసరు పెడుతున్నది ఎవరు..?

ఐదో షెడ్యూల్ నిబంధనలకు విరుద్ధంగా బోరు నర్సాపురం ఇసుక క్వారీ నిర్వహణ..?

గిరిజనేతరులకు మైనింగ్‌కి అధికారులు అక్రమ అనుమతులేల ఇచ్చారు..?

ఆదివాసీల్లో పెరుగుతున్న ఐదో షెడ్యూల్ అమలు డిమాండ్ పై అధికారులకి నిర్లక్ష్యం ఎందుకు..?

ప్రజా ప్రభుత్వంలో.. ఆదివాసీ చట్టాలను చిన్న చూపు చూస్తున్న అధికార యంత్రాంగం..?

**ములుగు జిల్లా, ప్రభాతవార్త:**

ప్రజా ప్రభుత్వంలో ఆదివాసి చట్టాలకు, ఏజెన్సీ ప్రాంతాల నిబంధనలకు విరుద్ధంగా జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా పనిచేస్తుందని ఆదివాసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక మైనింగ్ దందా జరుగుతూ ఉంటే అడ్డు కోవాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్న దుస్థితి పై ఆదివాసి సంఘాలు మండిపడుతున్నాయి. షెడ్యూల్ ఏరియా నిబంధనలకు విరుద్ధంగా బోరు నర్సాపురం పట్టా భూములలో ఇసుక తొలగింపు పైన అనేక పత్రికా కథనాలు వెలుబడుతున్నా.. అక్రమాలకు అడ్డుకట్ట వేయకుండా అధికార యంత్రాంగంలో ఎటువంటి చలనం లేకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. సమతా జడ్జిమెంట్ ని సమాధి చేస్తున్న అధికారులు..?షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని నొక్కి వక్కాణించి... దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగింది.5వ షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో గిరిజనేతరులకు మైనింగ్ చేసుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వడంతో సమతా జడ్జిమెంట్ ని అధికార యంత్రాంగం సమాధి చేస్తోందా అని ఆదివాసీ సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

2 లో..





## పంచాయతీ పోరుకు
# ప్రక్రియ మొదలు

నూతన రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణ

2576వార్డులు.. 4,17,297మంది ఓటర్లు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ** : పంచాయతీ పోరుకు ఎన్నికల ప్రక్రియ సురువైంది.. కొత్త రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు ప్రక్రియ మొదలవుతుంది.




2 లో..

## వరికొయ్యలకు నిప్పు పెడితే
# భూసారం క్షీణిస్తుంది



2 లో..

**వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించినా మారని తీరు**

మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త: జిల్లాలో వ్యవసాయ అధికారులు పంట పొలాల్లో భూసారం క్షీణించకుండా రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు...

# అడ్డగోలు అనుమతులలో.. 5వ షెడ్యూల్ కి తూట్లు

**మొదటి పేజి తురువాయి..**

సమతా జడ్జిమెంట్ ని సమాధి చేస్తున్న అధికారులు..?షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని నొక్కి వక్కాణించి... దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగింది.5వ షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో గిరిజనేతరులకు మైనింగ్ చేసుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వడంతో సమతా జడ్జిమెంట్ ని అధికార యంత్రాంగం సమాధి చేస్తోందా అని ఆదివాసీ సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ములుగు జిల్లాలో ఎల్టిఆర్ చట్టమైనా, సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అయినా గడ్డిపోచతో సమానం... అనే విధంగా జిల్లా అధికారుల తీరు ఉందని ప్రజలు భావిస్తూ ఉండడం విశేషం. ములుగు జిల్లా అధికారులు ప్రత్యేక రాజ్యాంగ బద్ధ పాలన ఉన్న ఏజెన్సీలో ఇసుక దోపిడీ దారులకు వత్తాసు పలకడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని ఈ షెడ్యూల్ ఏరియా ప్రాంత ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. సాధారణంగా చట్టాలను, న్యాయ వ్యవస్థల తీర్పులను ఉల్లంఘిస్తే ఉద్యోగాలు పోతాయానే భయం అధికారుల్లో ఉంటుంది. కానీ ములుగు జిల్లాలో పని చేస్తున్న మైనింగ్ శాఖా అధికారులకు ఆ భయం లేక పోవడం వెనుక ఏదో బలమైన శక్తి ఉందనే అనుమానాలు ప్రజల్లో ఉత్పన్నం అవుతున్నాయి.ప్రజా ప్రభుత్వంలో...ఆదివాసీ చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న అధికార యంత్రాంగం..?షెడ్యూల్ చట్టాలకు వెన్ను పోటు (పెన్ను పోటు )పొడిసేది అధికారులేనా..? అని ఆదివాసి,గిరిజన ప్రజలు అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు. మినీ భారత రాజ్యాంగా చెప్పుకోబడే ఐదో షెడ్యూల్ ములుగు జిల్లాలో పని చేస్తున్న అధికారుల తీరుతో అదోగతి పాలు అవుతోందా అనే సందేహం సగటు గిరిజనుడిలోను, తమ జాతి భవిష్యత్తు మనుగడపై ఆందోళన కలిగిస్తూ ఉన్నట్టుగా కనబడుతోంది. చట్టాలను కాపాడాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు తాకట్టు పెడుతున్నారని ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. రక్షకుడే రాక్షసుడిగా మారి ఆదివాసీ చట్టాలను భక్షిస్తున్నారని జిల్లా అధికారుల వ్యవహార శైలి పైన ఆదివాసీ సంఘాలు ధ్వజం ఎత్తుతున్నాయి. మైనింగ్ అధికారుల పెన్ను పోటు ఆదివాసీ చట్టాలకు వెన్ను పోటుగా మారుతోందని ఆదివాసీలు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.ప్రజా ప్రభుత్వమా... ఆదివాసీ చట్టాలకు నువ్వు వ్యతిరేకమా..?పదేళ్ల పాసిస్టు పాలనను అంతమొందించి పన్నెండు ఎస్టీ నియోజక వర్గాల్లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు.కోటి ఆశలతో ఓటేస్తే.. ఓటేసిన వేలిని నరికినట్టుగా.. ప్రజా ప్రభుత్వం తీరు ఉందని మన్యం ప్రాంతవాసులు ఆవేదన చెందుతున్నారు.ఎల్టిఆర్ చట్టాన్ని ఏజెన్సీలో పటిష్టంగా అమలు చేసే దిశగా అధికారులు పనిచేయకపోవడంతో, ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు కట్టుబడి అడుగులు వేయక పోవడంతో ఆదివాసీలు ప్రజా ప్రభుత్వం కూడా ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకమేనా అని ఆదివాసీలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పాలకులు మారినా ఆదివాసీల పైన వారి వైఖరి మారలేదని ఆదివాసీలు చర్చించుకుంటున్నారు.ఏ ప్రభుత్వం అయినా గిరిజన సహజ సంపదను కొల్లగొట్టి కోట్లు గడించాలనే దురుద్దేశం తప్ప తమకు మేలు చేసే ఆలోచన ఏ మాత్రం లేదని ఏజెన్సీ వాసులు ఆవేదన చెందుతున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం కట్టబెట్టిన ఆదివాసి,గిరిజనుల హక్కులను కాలరాస్తున్న నిర్లక్ష్యపు అధికార యంత్రాంగం పై ప్రజా ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు ప్రత్యేకమైన దృష్టి సాధించాలని కోరుతున్నారు. ప్రజా ప్రభుత్వంలోని గిరిజన ప్రతినిధులు దృష్టి పెడితే తప్ప ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు జరిగేలా లేవని ఆదివాసీ సంఘాలు వేడుకుంటున్నాయి . అందుకే ప్రజా ప్రభుత్వం తమకు న్యాయం జరిగే దిశగా స్పందించాలని ఆదివాసీ గిరిజనులు విన్నవించుకుంటున్నారు.

# ములుగులో అనుమతి లేని ల్యాబ్‌లు ?

**అర్హత లేని వైద్యులు ?**

**ములుగు జిల్లా కేంద్రంగా రోగులను నిలువు దోపిడీ చేస్తున్న వైనం**

**రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నిర్వాహకులు**






**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో అనుమతి లేని ల్యాబులు, స్కానింగ్ సెంటర్లు రాజ్యమేలుతున్నాయి. జిల్లా కేంద్రంలో కేవలం మూడు ల్యా బ్ లకు మాత్రమే అనుమతి ఉండగా మిగతా ల్యాబ్ లకు ఎలాంటి అనుమతులు లేనట్లుగా తెలిసింది. గతంలో పని చేసిన సమయంలో నియంత్రించాల్సి న సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ల్యాబులు, స్కానింగ్ సెంటర్ల యజమానులు ఇస్టారీతిలో వ్యవహరిస్తూ రోగుల ను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రస్తుతం ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాల్ రావు విధుల్లో చేరినప్పటి నుండి స్కానింగ్ సెంటర్ల పై దృష్టి పెట్టి అనుమతులు లేని వాటిని నియంత్రిస్తున్నారు. ఇటీవల సరళ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ జరుగుతున్నందున నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో సదరు స్కానింగ్ సెంటర్ కు చెందిన మిషనరీ ని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ములుగు జిల్లా కేంద్రంలో ఓ పేరు మోసిన మెడికల్ షాపుకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహణ జరుగుతున్నట్లుగా తెలిసింది. డిఎంఎల్టి సర్టిఫికెట్ పొందిన సదరు యజమాని తన అర్హతకు మించిన పరీక్షలు చేస్తూ రిపోర్టులు ఇస్తున్నారు. సదరు ల్యాబ్ లో ఎల్ టి మరియు పేథాలజిస్టు అర్హతలు కలిగిన వైద్యులు ఉండాల్సింది పోయి డి ఎం ఎల్ టి సర్టిఫికెట్ పొందిన వ్యక్తి అన్ని తానే పరీక్షలు నిర్వహిస్తూ రిపోర్టులు ఇస్తున్నారు. రోగుల వద్ద నుండి తమ ఇష్టానుసారంగా పరీక్షలకు డబ్బులు తీసుకుంటూ రెఫరల్ డాక్టర్లకు సగం సదర్ డి ఎం ఎల్ టి వ్యక్తికి సగం పంచు కుంటున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ములుగు జిల్లా కేంద్రంలో మరో స్కానింగ్ సెంటరు అనుమతులు లేకుండానే వెలిసినట్లు తెలిసింది. ఎస్ ఆర్ ఆర్ స్కానింగ్ సెంటర్ బోర్డు పెట్టుకుని అందులో ఎక్స్ రే మిషనరీ ఎస్టాబ్లిష్ చేసి అర్హత లేకుండా ఎక్రేల్ తీస్తూ రిపోర్టులు రోగులకు అందజేస్తున్నారు. అయితే కొద్ది రోజుల క్రితం జిల్లా వైద్యాధికారులు సదరు స్కానింగ్ సెంటర్ ను కూడా తనిఖీ చేసిన సమయంలో పర్మిషన్ కొరకు అప్లై చేశారు, కానీ ఎలాంటి అనుమతులు రానట్టు గుర్తించారు. స్కానింగ్ సెంటర్లో ఎక్రే మిషనరీ ఎందుకు ఎస్టాబ్లిష్ చేశారని అనుమతులు వచ్చిన తర్వాతనే ఎలాంటి పరీక్షలైన నిర్వహించాలని సదరు వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ యజమానిని హెచ్చరించినట్లు సమాచారం. అయితే ములుగు పట్టణంలో అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్న వ్యక్తి ఈ ఎస్ఆర్ఆర్ స్కానింగ్ సెంటర్ను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లుగా గుర్తించిన అధికారులు అనుమతులు లేనిదే ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదని సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎస్ ఆర్ ఆర్ పేరుతో స్కానింగ్ సెంటర్ పెద్ద అక్షరాలతో బోర్డును ఏర్పాటు చేసి, ప్రతిరోజు స్కానింగ్ సెంటర్ ను ఓపెన్ చేస్తూ అనుమానం రాకుండా ఎక్రే పరీక్షలు నిర్వహిస్తూ సొమ్ము చేసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికైనా జిల్లాలో అనుమతులు లేకుండా, అర్హత లేని వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రోగుల ప్రాణాలతో చెలగాటమాడటాన్ని జిల్లా వైద్యాధికారులు నియంత్రించాల్సి న అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. 03 ఫోటో (డాక్టర్ గోపాలరావు డిఎంహెచ్ఓ ములుగు)అనుమతులు లేకుండా ల్యాబ్ లు నిర్వహిస్తే కఠిన చర్యలు ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు ల్యాబ్ లు కానీ స్కానింగ్ సెంటర్లు గానీ అనుమతులు లేకుండా నిర్వహణ చేస్తే కఠిన చర్యలు తప్పవని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. ల్యా బుల్లో డిఎంఎల్టి తోపాటు ఎల్టి, పాథాలజిస్టులు ఉండాలని అర్హతకు మించిన రోగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వరికొయ్యలకు నిప్పు పెడితే భూసారం క్షీణిస్తుంది

**మొదటి పేజి తురువాయి..**

రైతులు పంటపొలాల్లో ఎన్నో రకాల రసాయనిక ఎరువులు వాడడం వలన భూసారం ఇప్పటికే క్షీణించగా రైతులు వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో పూర్తిగా క్షీణిస్తుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులు వరికొయ్యలు కాల్చడంతో వచ్చే పొగ వల్ల చుట్టుప్రక్కల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అదేవిధంగా వాతావరణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. నేలపై తేమశాతం తగ్గిపోతుందని తద్వారా పంట దిగుబడి రాదన్నారు. వరికొయ్యలను తగులబెట్టడం వలన వ్యవసాయం కొన్ని సంవత్సరాలు వెనుకకు వెళ్లే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే దున్నడం వలన భూసారం సాంద్రత పెరిగి పంటపొలాలకు దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. కొయ్యలను దున్నె సమయంలో సింగిల్ సూపర్ పాస్పెట్ కలిపి దున్నడంతో అవి భూమిలో కలిసిపోతాయన్నారు. వరికొయ్యల్లో భాస్వరం చల్లితే ఎరువుగా తయారై పంటకు ఎంతగానో తొడ్పడుతుందన్నారు. సేంద్రియ పద్ధతిలో ఎరువులను తయారుచేసి పంటకు ఉపయోగించడం ద్వారా అధిక దిగుబడి వస్తుందన్నారు.

**వరికొయ్యలతో ప్రయోజనాలు:** వరికొయ్యల మొదళ్లలో ఉన్న సూక్ష్మజీవులు భూమిని సారవంతం చేయడంలో తొడ్పడుతాయి. మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో సహకరిస్తాయి. భూమిని గుల్లగా మార్చి నీరు, గాలిని మొక్కలకు అందజేస్తాయి. రైతులు వరికొయ్యలను భూమిలో కలియదున్నడం వలన అవి మురిగిపోయి పొలానికి లాభసాటిగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో డిఏవో విజయ నిర్మల మండల వ్యవసాయ అధికారులు, మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డితో కలసి పర్యటించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలను వారికి అవగాహన కల్పించారు. అయినా కొంతమంది రైతులు అదేరీతిలో వరికొయ్యలను కాల్చుతూనే ఉన్నారు. ఇప్పటికైనా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటల్లో అధిక దిగుబడులు సాదించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## దళిత బంధు వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

**డి ఆర్ ఓ విజయలక్ష్మి**



**డిసెంబర్ 22, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ ఉప కమిషనర్ ప్రసన్న రాణి, కలెక్టరేట్ ఏ.ఓ శ్రీకాంత్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పోరుకు మొదలైన ప్రక్రియ

**మొదటి పేజి తురువాయి..**

ఈ పాటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరుకున్నది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు ఉన్నాయి. అయితే, ఇటీవల కలెక్టర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రతీవిభాగానికి ఒక జిల్లాస్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు. అందులో భాగంగానే ఈనెల 7నుంచి 12వరకు మండలాల్లో గ్రామాలలో పోలింగ్‌స్టేషన్‌ల ముసాయిదా తుదిజాబితాను ప్రదర్శించారు. 16న కలెక్టర్ అప్రూవల్ తీసుకుని 17న మండలాల్లో ప్రదర్శించారు. 2576పోలింగ్‌కేంద్రాల్లో ఎలాంటి అభ్యంతరాలు ప్రజల నుంచి రాకపోవడంతో అధికారులు ఎన్నికలను అదేపోలింగ్ కేంద్రాలలో నిర్వహించనున్నారు. జిల్లాలో 283 గ్రామపంచాయతీలలో 2576వార్డులు ఉన్నాయి. అందులో 4,17,297ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 2,06,342ఉండగా, మహిళలు 2,10,950ఓటర్లు, ఇతరులు (ట్రాన్స్‌జెండర్స్) 5గురు ఉన్నారు. కాగా, పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు 4608అధికంగా ఉన్నాయి.

**టీపోల్‌లో అప్‌లోడ్..:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నిర్ణయ అనే యాప్‌ను రూపొందించింది. ఆ యాప్‌లో టీ పోల్ పోర్టర్‌లో ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాలు వివరాలు ఈ నెల 25లోగా నమోదు చేయాలని ఆదేశించింది.

**బ్యాలెట్ పేపర్ ముద్రణకు తగిన ఏర్పాట్లు...:** ఎన్నిక ప్రక్రియకు కీలకమైన బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరింది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు వచ్చాయి. త్వరలోనే అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు.

**ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్..:** ్ర ె ా వ ు పంచాయతీఎన్నికలు ప్రభుత్వం ఎప్పుడైనా నిర్వహించే అవకాశాలు ఉండటంతో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 12 విభాగాలకు 12మంది జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకఅధికారులుగా నియమించారు. ఎన్నికలు ఎప్పుడువచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందకు అన్నిశాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఇటీవల నిర్వహించిన అధికారుల సమీక్షలో ఆదేశించారు.

**ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకోసం గ్రామ స్థాయిలోని పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేశామని, ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు రాగానే తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.

## కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రభాతవార్త సుబేదారి:** హనుమకొండ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి. ఆదివారం జిల్లా కలెక్టర్ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలను మోలిక సదుపాయాలు సక్రమంగా అందజేయడం జరుగుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా నూతన మెనూ ప్రకారంగా భోజన సదుపాయాలు అందజేయడం జరుగుతున్నదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అందుబాటులో ఉన్న వార్డెన్ మరియు ఫిజికల్ టీచర్ ఏఎన్ఎం లను విద్యార్థులకు అందజేయుచున్న ఇతర సౌకర్యాలు గురించి వాకప్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు విద్యార్థులకు చదవడంలో పలు మెలకువలు తెలుపుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శ పాఠశాలగా ఎదగాలని అభిలాషించారు అదేవిధంగా మూడో తరగతి విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించి తెలుగు పద్యాలను చదివించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ప్రేమ కళ కూడా విచ్చేసి కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు సీఎం కప్ పోటీలు

## విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి,డిసెంబర్22, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించటం కోసం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆద్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుతో పాటు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత



ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గతంలో క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపని వారు సైతం సీఎం రేవంత్‌రెడ్డి క్రీడారంగంకు ఇస్తున్న ప్రోత్సాహం వలన రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఆసక్తి కనబరుచుతున్నారని అన్నారు. ప్రతి జిల్లా, నియోజక వర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పించటం జరుగుతుందని అన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు బహుమతులను అందజేశారు. జిల్లా యువజన క్రీడల అధికారి రఘు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పిసిసి మెంబర్ చల్లూరి మదు, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గోన్నారు.




# జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

కోల్‌బెల్ట్, డిసెంబర్22, ప్రభాతవార్త



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం వేడకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి, హెచ్ఎం జాన్సిరాణి తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ మురళి, గణిత ఉపాద్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు ఆంగ్ల విద్యపై పట్టు సాధించాలి

## ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య

చిట్యాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



ఆంగ్ల విద్యపై విద్యార్థులు పట్టు సాధించాలని మండలంలోని నైన్ పాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. ఆంగ్ల విద్యపై విద్యార్థులకు లాంగ్వేజ్ లైఫ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఆంగ్ల భాష పై ప్రత్యేక ఓ రవడి కనబరుస్తున్నారని చెప్పారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంపై ఆడుతూ పాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషును సులభంగా అందించాలని కోరారు. కృత్యాధార పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, విక్రమ్, శ్యాంసుందర్, హసీనా, అనిల్, రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్‌కు ఘన నివాళి

భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా:సీనియర్ జర్నలిస్ట్ రాచర్ల ప్రభాకర్ కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ అనారోగ్యానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా ఆయన సంవత్సరీకం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుగా ప్రభాకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సమాజంలో అన్ని కోణాల్లో అనేక వార్తలు రాసి కీర్తి గడించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, ఒద్దుల అశోక్ రెడ్డి, కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు టీఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, తడుక సుధాకర్, దొమ్మటి రవీందర్, తిక్క ప్రవీణ్, నరేందర్, దేవేందర్, కడపక రవి, మారపల్లి చంద్రమోళి, పాలకుర్తి మధు గౌడ్, అశోక్, మధు, బెల్లం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జి అనితవాని వ్యవహరించగా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆల్ ఇండియా సెక్రటరీ కుమ్మరి జగన్నాధం నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షులుగా ఒళ్లాల సదానందం, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి సాయిచరణ్, కోశాధికారిగా కే స్వప్న, గౌరవ అధ్యక్షులుగా అనితవాని, అసోసియేట్ ప్రసిడెంట్‌గా జి అనిత, ఉపాద్యక్షులుగా వి శాంత, టి రజిత, కే జగదీశ్వర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా ఎన్ శ్రీజ, సిహెచ్ కరుణ, సఫ్పాన్, లేడీ రిప్రజెంటివ్‌గా బి ప్రతిమ, స్పోర్ట్ సెక్రటరీగా ఎస్ బన్సీవైష్ణవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా జి శివ, సిహెచ్ అనూష, రఘువీర్, బి ప్రసూన, డి సౌజన్య, ఆర్ చైతన్య, దీపిక రాథోడ్, పి రజిత ఎన్నికయ్యారు.

# కోటగుళ్ళలో నేరేడుచర్ల ఎస్ఐ దంపతుల పూజలు

## గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఎస్ఐ అజ్మీర రవీందర్, పార్వతీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా గణపేశ్వరునికి రవీందర్ పార్వతి దంపతులు పూజలు నిర్వహిస్తారు అందులో భాగంగా ఆదివారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన రవీందర్, పార్వతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఎస్ఐ శ్రావణ్ కుమార్ సేవలు బేష్

## క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలింపు.

చిట్యాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త:




మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎస్సై శ్రావణ్ కుమార్ గుర్తించి ఆసుపత్రిలో చేర్పి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గొర్ల వేడు గ్రామానికి చెందిన మార్కండేయ ఓ వివాహ వేడుకల్లో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో క్రోసురుపల్లి మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి పడిపోయా డు. తీవ్ర గాయాలతో కింద పడి ఉన్న వ్యక్తి సమాచారం అందుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ క్షతగాత్రుడిని తన సొంత వాహనములో మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించాడు. మెరుగైన వైద్యం కోసం అతన్ని ఎంజీఎం కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఔదార్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంకు సహకరించాలి

భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా పలు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంకు తమ వంతు సహకరించాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జీ కోలా నాగేంద్రబాబు (చంటి) కోరారు. భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐ సుధాకర్‌ను కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా చంటి మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో సుమారు 3200 మంది కాంట్రాక్ట్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని, కనీస వేతనాల అమలు కోసం తమ వంతు సహకారం అందించాలని, కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సతీష్, దేవరపల్లి రాజ్‌కుమార్, చిలువేరు కార్తీక్ పాల్గోన్నారు.



# జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలో గెలుపొందిన అభిరామ్

గణపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన చెందిన పసునూటి అభిరామ్ జిల్లాస్థాయి మాస్ సైకిలింగ్ పోటీలో పాల్గొని ఉత్తమ విజయం సాధించాడు.సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలు ముగింపులో భాగంగా విజయం సాధించిన అభిరామ్ కు భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బహుమతి అందజేశారు.






# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఈరోజు ఆదివారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంటులో అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్ఠతకు మంచిది కాదని



ఎమ్మెల్యే అన్నారు. ఏడు జన్మలలో భగవంతుడి నామాన్ని జపిస్తే స్వర్గంలో స్థానం దొరుకుతుందో లేదో కానీ, అంబేద్కర్ నామాన్ని జపిస్తే మాత్రం రాజకీయ, సామాజిక, ఆత్మ గౌరవం తో కూడిన జీవితం మాత్రం తప్పక లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు పరిచి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు అని ఎమ్మెల్యే అన్నారు. మనుస్మృతి ని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే, అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతను ప్రతీ సారి హేళన చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. అమిత్ షా వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే......:**

భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి టౌన్, భూపాలపల్లి రూరల్, గణపురం, చిట్యాల , టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 183 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.53 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అబాకస్,వేద గణిత పోటీలలో విజయం సాధించిన శ్రీ నారాయణ విద్యార్థులు

*గణపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త*



పరకాలలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్, వేద గణిత పోటీలలో మండల కేంద్రం లోని శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. వేద గణిత పోటీలో టి.యోగశ్రీ ద్వితీయ, జూనియర్ లెవల్1లో ఎ.హంసిక ప్రథమ ర్యాంకు, అబాకస్ పోటీల్లో సీనియర్ లెవల్4లో సిహెచ్. అక్షయ ద్వితీయ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అంద జేసి అభినందించారు. చైర్మన్ ఎన్.రవి, కరస్పాండెంట్ ఎ.భాను చందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, ఉపాధ్యాయులు శిరీష, రమ, ప్రశాంత్ ఉన్నారు.

## నేడు స్వామివారి హుండీ లెక్కింపు

*కాళేశ్వరం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను నేడు 10 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో ఎ, మారుతి ఒక ప్రకటనలో తెలిపారు కావున అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సకాలంలో పాల్గొని లెక్కింపు కార్యక్రమానికి సహకరించాలని ఈఓ కోరారు.

## గ్లోబల్ ప్రచారాలను పలిమెల మండల ప్రజలు నమ్మరు

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందెర రాజేందర్**

*పలిమెల, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి భూములను కట్టబెట్టాలని మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు పై చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ పలిమల మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆదివారం తెలిపారు. దుద్దిల్ల కుటుంబం మారుమూల ప్రాంతమైన పలిమేల మండల ప్రజలపై వారు చూపిస్తున్న ప్రేమ అభిమానానికి వారు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరని, పలిమెల మండల ప్రజలకు ఎవరు ఎలాంటి నాయకులో, దోచుకొని దాచుకునే వారు ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. టీఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని లెంకలగడ్డ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ సతీష్ కుమార్, మైనార్టీ నాయకులు ఎస్.కె హోలీ హైదర్, కమ్మల శ్రీనివాస్, నానువాల తిరుపతి, బండారి సంతురి లక్ష్మణ్, చెన్నూరు చంద్రకళ, మడప రమ, చెన్నూర్ జయ, ఆత్మూరు సమ్మయ్య తదితరులు ఖండిస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు

*కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారేపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆలయంలో సామూహిక భిక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దంపతులు జక్కు శ్రీహర్షిణిరాకేష్ కుటుంబ సమేతంగా అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని, వారి అనుగ్రహంతో విజయాలు సాధించి అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు.

## 10లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలి

**ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి**

*మలహర్ రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పదవ తరగతి ఉత్తీర్ణతలో 100 లక్ష్యంగా ముందుకు సాగాలని తాడిచర్ల జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి అన్నారు. ఆదివారం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. విద్యార్థులు 10 పరీక్షల్లో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతు లను సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉండాలని వారు అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల విభాగం మండల అధ్యక్షులుగా లెల్ల జక్క

*మహాముత్తారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం మండల కమిటీని జిల్లా అధ్యక్షులు కొడారి సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షులుగా లెల్ల జక్కయ్య, ఉపాధ్యక్షులుగా కొడవర్తి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా మల్కం లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా గోగు సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా లింగమల్ల రంజిత్, కోశాధికారిగా గాదె సారయ్య, గౌరవ అధ్యక్షులుగా సంది సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా మడప నగేష్, వేముల అనిల్ కుమార్, కొర్రల్ల రవి, ప్రవీణ్, ఇరికి రాజు, చిర్ర దాస్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

*మహాముత్తారం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన పక్కల రాజబాబు తన రూ.20000ల విలువ గల మొబైల్ ఫోన్ తన బైక్ పై వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని ప్రదేశంలో కోల్పోగా వెంటనే అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ లో తన ఫోన్ పోయినట్లుగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తన పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఆచూకీ కనుక్కొని ఆదివారం బాధితుడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేక దొంగిలించబడిన పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ కనిపెట్టి బాధితులకు అప్పగించబడునని ఈ సందర్భంగా అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలియజేశారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

*కాళేశ్వరం,డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం మద్దులపల్లిలో మంథని కి చెందిన పటేల్ ఐకేర్ వ్యవస్థాపకులు బుద్దారి సతీష్ కుమార్, రంజిత్ పటేల్, వారి సహకారంతో మద్దులపల్లి, పలుగుల, కుంట్లం, గ్రామాలకు చెందిన పలువురికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు వారు మాట్లాడుతూ కంటిలో శుక్లాలు, తెరిజియం, రిజినాతో బాధపడుతున్న వారికి బీపీ, రక్తపరీక్షలు నిర్వహించారు ఉచిత కంటి ఆపరేషన్ చేసుకునేవారు కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆస్పత్రిలో కంటి వైద్యం చేయించుకోవాలని వారు సూచించారు త్వరలోనే వివరాలు తెలియ పరుస్తామని అన్నారు కంటి వైద్యం కొరకు వెళ్లే వారికి తామే స్వయంగా రవాణా భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు



ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి రాజేందర్, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిట్టూరి రాకేష్, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ, పూతల శ్యామ్, మచ్చ రాజేష్, గట్టయ్య, స్థానికులు పాల్గొన్నారు

# పుష్ప సినిమా హాలో లో చనిపోయిన బాధిత కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం

## వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం :*



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం అని అన్నారు. సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడం దుర్మార్గం. కనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరరికి కూడా వెళ్ళలేదు బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు. మానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు. ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యు కడుతున్నారు క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. బాధితులను కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు. కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుంది. బిఅరెస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు... అసెంబ్లీ లో మాట్లాడమంటే రోజుకో వేషం వేస్తూ పబ్బం గడిపారు మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు...మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారు మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన అఖిలు మాకు ఎంతో బాధ కలుగుతుంది. పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉంది కానీ ఆయన కాపాడుకోవడం లేదు. దొంగల ముఠాలో చేరి ఈరోజు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతుంటే ఎంతో బాధ వ్యక్తం చేసాం, కాంగ్రెస్ పార్టీ లో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ పార్టీ గురించి విమర్శించిన పెద్దమనిషి ఈ రోజు అదే పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తారా ? గతంలో పలు మార్లు మంత్రిగా నియమించింది మొన్నటి వరకు పీసీసీ అధ్యక్షుడు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ?వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి. ఈ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులను చుస్తేనే అర్థ మవుతుంది. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీరు బంగారు తెలంగాణా చేస్తానని అప్పుల కుప్పగా మార్చారు. అసెంబ్లీ సమావేశాలు సినిమాలతో పోలుస్తున్నారు... కాంగ్రెస్ వాళ్ళు రైతు రుణమాఫీ చేయరు వీళ్ళ వల్ల కాదు అన్నావు ఈ రోజు రైతు రుణమాఫీ చేయించి చూపించాం. మీరు పది సంవత్సరాల్లో చేయ లేనిది మేము ఒక సంవత్సరంలోనే చేసి చూపించాం ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే గడిచింది ఇంకా నా లుగు సంవత్సరాలు ఉన్నాయి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తాం. పాప్ కార్న్ పై బిళీగి పెంచిన కేంద్ర ప్రభుత్వం గురించి బీజేపీ నేతలు మాట్లాడాలి. రేవంత్ రెడ్డి మా రియల్ హీరో.. రాబోయే రోజుల్లో అసలు సినిమా చూపిస్తాం. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి.శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలోనే కాంగ్రెస్ చేతులు ఎత్తేసి, నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెట్టివేస్తోంది

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం*



;గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించాం, ప్రతీ పండుగను ప్రజలు సుఖసంతోషాలతో కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపేలా, కానుకలు అందేజేశాం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెడుతోంది తప్ప వారికి మేలు చేయడం లేదు, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతోంది. లగచర్లలో రైతుల భూములను లాక్కొంటోంది, హైడ్రా పేరుతో కూల్చివేతలు, హైదరాబాద్ ప్రతిష్టను దిగజార్చే చర్యలు చేస్తోంది, కొత్తగా సినిమా ఇండస్ట్రీని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోంది రైతులు, ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులు పెడుతోంది ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తాం మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారు మాట్లాడుతూ... మీకు మీడియాలో ఉన్నవారికి ప్రత్యేకంగా చెప్పేది లేదు... శాననసభలో ఎప్పుడు ఎం మాట్లాడుతున్నారో తెలియట్లేదు... ప్రజల విషయాలు, సమస్యలపై స్పందించే సమయంలో రాజకీయం చేయటం కరెక్ట్ కాదు... నిన్నటి అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు నేడు ప్రతికల్లో ప్రముఖంగా వచ్చాయి... అప్పుల కుప్పలు అని హెడ్డింగ్లు వచ్చాయి... మరి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం తరువాత విజయోత్సవాలు చేసుకున్నారు... మరి ఇప్పుడే రాష్ట్ర ఆర్థిక స్థితి గుర్తుకు వచ్చిందా? 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు...నేను మీడియా ముఖంగా 3 ప్రశ్నలు అడగదల్చుకున్నా... మొదటి ప్రశ్న కేసీఆర్ గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు అందిస్తారా..? రెండో ప్రశ్న మీరు ఇచ్చిన 6 గ్యారంటీ అమలు చేస్తారా మూడో ప్రశ్న మీరిచ్చిన గ్యారెంటీలు, హామీలు అమలుకు ఎంత డబ్బులు అవసరమో మీరు చెప్తారా... రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి మాట్లాడుతున్న మీరు... ఇటీవల మూసీ ప్రక్షాళన అన్నారు.... ఆ కార్యక్రమం మీరు మ్యానిఫెస్టోలో లేదు... అయితే మూసీ ప్రక్షాళన పేరుతో 24 లక్షల ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. కూల్చివేతలు, నూతన నిర్మాణాలు, విద్యుత్, ఇతర అన్ని ఖర్చులు కలిపితే ఒక లక్ష అరవై వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది... మరి అంత బడ్జెట్ ఉందా... అదనం ఖర్చు ఎక్కడి నుండి తెస్తారు... హామీలు అడిగితే అప్పులు అంటున్నారు... ఇంగీతం, బుద్ధి, ఆలోచన, జ్ఞానం ఉండే మాట్లాడుతున్నారా... ప్రభుత్వం తీరును గమనించండి జరుగుతున్న పరిణామాలు... మీరు ఇచ్చిన హామీలు వాటికి అయ్యే ఖర్చు ఎంతనో తెలియనిది కాదు, ప్రజలను మోసం చేసేలా వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు ఆగం చేస్తున్నారు 29 రాష్ట్రాలలో మెరుగైన ఆదాయం మన రాష్ట్రానిదే... రాష్ట్ర సంపద కు అప్పుకు ఎంత తేడా ఉందో అసలు తెలుసా మీకు... రాష్ట్ర ఆదాయం పెరిగింది, . ఒకరిపై నిందలు వేస్తె నమ్మేలా ఉండాలి... ఈ మహానుభావుడు అదాని గురించి మాట్లాడటం నవ్వు తెప్పిస్తోంది అదానీ 100 కోట్లు ఇస్తే ఆయన చేసిన పాపాలు పోతాయా... ఇంకో కాంట్రాక్టర్ గురించి మాట్లాడాడు... 200 కోట్లు ఇవ్వగానే మంచోడు అయ్యాడు... మీకు ఏమైనా సిగ్గు ఉందా... అదానీపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తుంటే... రేవంత్ ధర్నా చేశాడు.. గవర్నర్‌ను కలిసాడా... రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతికి ఫిర్యాదు చేశాడా... చరిత్ర ఎప్పుడు మారదు... రాముడు ఎవరో... రావణుడు ఎవరో ప్రజలకు తెలుసు మంచి ఎవరు చేశారో, మంచి వైపు ఎవరు నిలిచారో తెలుస్తోంది.. లగచర్ల ఘటన ద్వారా రావణ చర్యలు ఎవరివో స్పష్టం అయ్యాయి. కేసీఆర్ అంటే తెలంగాణ తెలంగాణ అంటే కేసీఆర్ నేను మొదటి తరం తెలంగాణ ఉద్యమంలో ఉన్నాను... విశాలాంధ్ర వద్దు తెలంగాణ ముద్దు అని నినాదం ఇచ్చాము..

# అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే

*.శాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఆదివారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటుచేసిన నిరసనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంటులో అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదని అన్నారు. వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అనంతరం 19 మంది సీఎంఆర్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదికలో ఉచిత వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, ఏవో గంగాజమున, ఎంపిఓ బి. రంజిత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి,బాసాని చంద్రప్రకాష్,దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, జంగారెడ్డి, వినుకొండ శంకరాచారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

*ప్రభాతవార్త రాయపర్తి డిసెంబర్ 22*



పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఆదేశాల మేరకు.రాయపర్తి కేంద్రంలో గారే బిక్షపతి గారి తమ్ముడి కుమారుని పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుతేది: 22/12/2024 వరంగల్ జిల్లా: రాయపర్తి మండల కేంద్రంలో గారే బిక్షపతి గారి తమ్ముడు గారే రఘుపతిదీప గార్ల కుమారుడు సంజయ్ రామస్వామి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న.... కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల ముఖ్య నాయకులు ఉల్లెంగిల నర్సయ్య, ఐత సాంబయ్య, గారే ఉప్పల స్వామి శీది సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్ల య్య కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్, మాజీ ఉప సర్పంచ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్ రాయపర్తి గ్రామ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లా రెడ్డి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మండల, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైంది

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం*



: హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ।విగిగేది ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వా ర్షికొత్సవంజరిగింది. ।విగిగేది అను బంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి గారిని ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు. అనతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవల ందించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు మీకు ఏ సమస్యలు ఉన్నా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ।విగిగేది జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆశావర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*.శాయంపేట, డిసెంబర్ 22,ప్రభాతవార్త*

:మండల కేంద్రానికి చెందిన బాసాని కైలాసం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మార్కండేయ, రవిపాల్, మారపెల్లి కట్టయ్య, లక్ష్మీనారాయణ, రాము పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

తుర్కపల్లి ,డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుదర్శన హోమం ,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో తెలంగాణ వాగ్గేయకారుడు, ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు



పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బహ్మచారి,పుట్టఆంజనేయులు, క ట్కురి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరమేష్, కురెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడవక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి కిరణ్,కార్తిక్, యాదగిరిగుట్ట గురుస్వాములు నాగరాజు, నవీన్, భాస్కర్ ,జేపీ రెడ్డి, రాంరెడ్డి ,ఉదయ్, వెంకటేష్, శ్రీనాథ్, ధారా నవీన్, భజన బృందం జగదీష్ ,సందీప్, సిద్దు పాల్గొన్నారు

# ములుగు వార్త

## ఆడపిల్లను బ్రతకనిస్తే అమ్మను గౌరవించినట్లే

### జిల్లా మహిళా సాధికారత జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ రమాదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్ అహమ్మద్




**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలలు మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ రమాదేవి గారు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ స్వప్న గారు మాట్లాడుతూ బాలికలు స్వేచ్ఛగా ఎదగాలని, వారు క్రమ శిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని చెప్పారు. అనంతరం బేటీ పడావో భేటీ బచావో కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం జిల్లా బాలల పరరక్షణ విభాగం ఔట్ రీచ్ వర్కర్ స్వర్ణలత గారు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ చట్టాలు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098గురించి మరియు మహిళా సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్సియల్ లిటరసీ శిరీష గారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బాలికలు మహిళలకు అందిస్తున్న వివిధ ఆర్థిక స్వావలంబన పథకాలను గురించి వివరించారు. అలాగే భరోసా సిబ్బంది స్వర్ణలత మరియు తిరుమలలు పిల్లలకు సైబర్ క్రైం మరియు పిల్లలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్, ఉపాధ్యాయులు సుమన్,అంగన్వాడీ టీచర్లు కి సరోజన, సబితా,ఆశ వర్కర్ రాజ్యలక్ష్మి మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి గూడెం బూత్ కమిటీ అధ్యక్షునిగా బైరి మహేందర్ గౌడ్ ఎన్నిక

ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో 194వ బూత్ కమిటీ అధ్యక్షునిగా బైరి మహేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ తెలిపారు అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నూతన బూతు అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ బాధ్యతనిచ్చిన మండల పార్టీ అధ్యక్షునికి పార్టీ సభ్యులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే. శ్రీనివాస్, జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి. కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండే.గణేష్ ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద. గంగేశ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్. నరేందర్, శ్రీనివాసపురం గ్రామ బూత్ అధ్యక్షులు గాదె.వాసు, చౌడబోయిన.భాను మాజీ వార్డ్ మెంబర్ బైరి.నర్సయ్య గౌడ్,సీనియర్ నాయకులు కొండ రాజిరెడ్డి, బీజేవైఎం నాయకులు ప్యారపు.శివ కుమార్, చింతకింది. శ్రీధర్,బీమగాని.సంపత్ బైరి.లవన్ కుమార్, గొల్లపల్లి భాను, అలేటి.తరుణ్,సురేష్ తదిరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది

ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందుతాయని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అంగిడి ఆంజనేయులు అన్నారు ఆదివారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్టును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పును గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, పర్శి నరేష్, చిన్నం వెంకటేష్, బంద్రు చందు, గజరాజు ప్రకాష్ రాజేష్, కుళ్ళ ప్రవీణ్, మహేష్,శ్రీకాంత్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన గుండ్ల గూడెం యువకులు

ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ఫుట్బాల్ కప్ మ్యాచ్లో భాగంగా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామం నుండి పాల్గొన్న గ్రామ యువకులు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ఇందులో భాగంగా ఆరుగురు ఆటగాళ్ళు స్టేట్ లెవెల్ లో ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన యువకుల్లో టి రాజేష్, కే రాజు, కే వెంకటేష్, బి దినేష్, టి వీరేందర్, ఎం పవన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూసరి మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పీవీ రావు చిత్ర పటానికి ఘననివాలి



**మంగపేట డిసెంబర్22, ప్రభాతవార్త** తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో అకినేపల్లి మల్లారం గ్రామంలో మాల మహానాడు వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాల జాతి ముద్దుబిడ్డ స్వర్గీయ పీవీ రావు 19వ వర్థంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ అప్పటి సీఎం నేటి ఏపీ సీఎం చంద్రబాబు గుండెల్లో వణుకు పుట్టించిన మగధీరుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల రథసారథి తన జాతి కోసం తన ఐఏఎస్ ఉద్యోగాన్నే వదిలివేసిన వ్యక్తి తను బ్రతికి ఉన్నంతకాలం ఎవరైనా దళితుల మీద దాడి చేస్తే ప్రతీకర దాడి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దోపిడి కులాల గుండెల్లో నిదురించిన మాల సింహం పివి రావు అని ఆయన కొనియాడారు. పీవీ రావు గారు మీరు మాల జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అనిపేర్కొన్నారు. వర్గీకన్నానే భూతాన్ని ఒంటి చేత్తో పోరాడి నిలువరించిన దమ్మున్న నాయకుడు దళితుల ఐక్యత కోసం ఉద్యమించిన పోరాట యోధుడు పివి రావు అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు నాయకులు కొంబతిని వాసు గుండ్ల ప్రదీప్ కుమార్ గండి ధర్మ రాజు బిలపాటి ప్రవీణ్ కుమార్ రావుల శిరీష్ బిలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 2004 సంవత్సరం కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కొండాపూర్ గ్రామానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి శివరాత్రి రామచంద్రం అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాబోవు కాలంలో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహకారాలను అందజేస్తామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కనుక నాగరాజు, కొక్కొండ రాజ్ కుమార్, గోనె వెంకటేష్, చాడ మురళి, కనకయ్య, నరసింహులు, మెరుగు శ్రీకాంత్, దాసరి పెంటయ్య, జహంగీర్, శీను, గణేష్, కవిత, నమిత, వెంకటమ్మ ,ప్రసన్నారెడ్డి, అశ్విని ,గీత, శోభారాణి పాల్గొన్నారు



## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ప్రముఖ కవి అందెశ్రీ

తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్వగృహంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీను, కోట కరుణాకర్, మాడిశెట్టి సురేందర్, గుండెబోయిన కృష్ణమూర్తి ,కళాశికం అమరేందర్, నిఖిల్ గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు



# అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలుచేసిన అమిత్‌షా పై చర్యలేవి?

**దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.**
**సిపిఎం పార్టీ తాడ్వాయి మండల కేంద్రంలో దర్నా**
**సిపిఎం పార్టీ కార్యదర్శి దుగ్గి చిరంజీవి ద్వజం**



**తాడ్వాయి ప్రభాతవార్త(డిశంబర్ 22)** తాడ్వాయి మండలం కాటాపూర్ ఐలాపురం,నాంపెల్లి,ఎస్సీ కాలనీలకుచెందిన గిరిజన, హరిజన ప్రజలు తాడ్వాయికి కదిలివచ్చి రోడ్డుపైదర్నాకు దిగారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశం లో రాజ్యాంగ నిర్మాణ కర్త అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అవమాన కరమైనటువంటి వ్యాఖ్యలు అంబేద్కర్ అంబేద్కర్ అని నామస్మరణం చేసే బదులు దేవుణ్ణి స్మరిస్తే స్వర్గానికైనా వెళ్లొచ్చు కదా అని అన్నారు ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసనలుతెలపడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ భారతదేశంలో మతోన్మాద భావజాలాన్ని బిజెపి ప్రభుత్వం నాటాలని చూస్తుందని, అంబేద్కర్ను ఒక్కరినే విమర్శించినట్టు కాదు భారతదేశంలో ఉన్న ఆదివాసులు గిరిజనులు దళితులు బలహీన వర్గాల ప్రజలను మరియు దేశ ప్రజలందరినీ, రాజ్యాంగాన్ని కించపరిచినట్లుగా ఉందని, రాజ్యాంగాన్ని భారతదేశంలో లేకుండా చేయాలని చూస్తుందని, దీనికి బదులు మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని చూస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల పైన బడుగు బలహీన వర్గాల పైన, దళితులపైన ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా దాడులు చేస్తుందని ఆయన మండిపడ్డారు, రానున్న కాలంలో ఈ రిజర్వేషన్లు లేకుండా చేయాలని చూస్తుందని, ఆయన అన్నారు, ఇప్పటివరకు దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ ఆ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు గాని ప్రజలకు క్షమాపణ చెప్పే విధంగా కనబడడం లేదు, తక్షణమే హోం మంత్రి భారత ప్రజలకుక్షమాపణ చెప్పాలని,పదవికి రాజీనామా చేయాలని, సిపిఎం పార్టీ మరియుప్రజా సంఘాల ఆధ్వర్యంలోడిమాండ్ చేశారు, లేకపోతేపోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టీనేని శ్రీను, కటాపూర్ సిపిఎం పార్టీ సహాయక కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కట నర్సినగరావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బందెల్లా విజయ్, గట్టు మల్లయ్య, వట్టం సంజీవ, మల్లికార్జున్, బొప్పరపు బాబురావు, వైనాలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అడవిలో దుప్పి దుర్మరణం

**జాతరకు పెరిగిన వాహనాలరదీ**
**వాహనాలు వేగంగ నడవటమే కారణమా?**
**..వన్యప్రానుల మనుగడ కష్టతరంగ మారెను**
**..మేడారం ఏరియాలో చెక్ పోస్టు లేకనె ఈదుర్ఘటనలు**
**..దుప్పిని డికొట్టిన గుర్థులేని వాహనం**



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 22)** మేడారం నుంచి తాడ్వాయి మద్య అడవిలో వాహనండికొని దుప్పిదుర్మరణం చెందిన సంఘటన ఆదివారం మద్యాహ్నం చోటుచేసుకుంది. ప్రయణికులు తెలిపిన వషయాలు తాడ్వాయి నుంచి మేడారం మద్యఅడవిలో రకరకాలవన్యప్రాణులు తిరుగు తుంటాయి. సారలమ్మ గుడి సమీపంలో బారీకేడ్లుపెట్టి చెక్ పోస్టువలె ఏర్పాటుగ చేశారు గుడిసెలేకుండానె సెక్షన్ అదికారి లింగయ్య, ఇద్దరు బెస్ క్యాంపు సిబ్బంది పనిచేసి వన్యప్రాణులను కాపాడేది. రెండు, మూడు దపాలుగ వేటగాల్ల బారి నుంచి జింకపిల్లను, దుప్పిని ప్రాణా పాయంలో ఉండగ కాపాడారు. ఈసంఘ టన ఏడాది కిందటే జరిగింది. తాజాగరోడ్డు దాటు తున్నదుప్పికి జాతరకొచ్చిన వాహనం డికొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈవిషయం తెలవగానే సెక్షన్ అధికారి బీటదికారులు బేస్ క్యాంపు సిబ్బంది సంఘటన వద్దకు చేరుకున్నారు. డీకొట్టినవాహనం దొరకలేదు. దుప్పిమృత్తిచెందిన విషయాన్ని పైఅధికారులకు తెలిపినట్లు చెప్పారు అడవిలో ఖననంచేసినట్లు తెలిపారు. చెక్ పోస్టు ఉన్నట్లయితె ఎప్పటికి కాపలాఉండేది. ఇప్పటికైన పై అధికారులు జాగ్రత్తలుతీసుకోవాలని కోరుతున్నారు. ..ఇది మూడొ సారి దుప్పి యాక్సిడెంట్ !! తాడ్వాయి సమీప అడవిలో దుప్పియాక్షీడెంట్ జరుగడం మూడొసారి వరుసగ జరుగు తున్నప్పటికి వన్యప్రాణి పైఅధి కారులు పటిష్టమైన చర్యలు తీసుకోక పోవడం నిర్లక్షపు నీడలో ఉన్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. రెండు దపాలుగ వేటగాళ్ల దుప్పులను బాణాలతో వేటాడితె తప్పించు కున్నాయి. ఇప్పుడేమో వాహనండికొని దుర్మరణం చెందింది.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనల మధ్య వంటావార్పు కార్యక్రమం

*ప్రభాత వార్త హనుమకొండ, విద్యా విభాగం ) డిసెంబర్ 22 :*

పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా 17వ రోజు హనుమకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ ,వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 19325 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏమైనా టెక్నికల్ ఇబ్బందులు ప్రభుత్వానికి ఉంటే తక్షణమే పేస్ స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశార. రేవంత్ రెడ్డి,నాటి టి పి సి సి అధ్యక్షుడి హోదాలో సెప్టెంబర్ 13 , 2023న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే, సమగ్ర శిక్ష ఉద్యోగులను సెక్రటేరియట్ పిలిపించి వారి సమస్యలను సుదీర్ఘంగా చర్చించి 100 రోజుల్లో రెగ్యులరైజ్ చేస్తా! అని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని నినదించారు. గత 17 రోజులుగా తాము రోడ్డున పడి మా బతుకుల్లో వెలుగులు నింపాలని నినదిస్తున్న ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. పాలకులకు ప్రజల ఆకాంక్షల నెంవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. పాఠశాల విద్యాశాఖ అభ్యున్నతికి చాలీచాలని వేతనాలతో సేవలందిస్తూ విద్యాశాఖ అభివృద్ధికి 18 సంవత్సరాలుగా పాటుపడుతుంటే విద్యాశాఖ పై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందన్న విషయం పాలకులకు అర్థమవుతుందో లేదో అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ పై చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే



చాలీచాలని వేతనాలతో బతుకు లీడుస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని వివిధ రూపాల్లో వారి ఆకాంక్షను వెలుబుచ్చుతున్నారు. వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లా యిస్ అసోసియేషన్ బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, ఉద్యోగులు సంపత్, రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, శ్రీకాంత్, మనోజ, జ్యోతిలతోపాటు 9 విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు సుమారుగా 700 మంది పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

*ప్రభాతవార్త ఏటూరు నాగారం,:*



ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో ఆదివారం,ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వెన్న సతీష్ 32500/ రూపాయలు మరియు రామన్నగూడెం గ్రామానికి చెందిన అల్లి సతీష్ 29000/ రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మాజీ ఎంపీటీసీ కోడి రాంగోపాల్,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్, పడిదాల సారయ్య, పెద్ది రాజు కుమార్,బొల్లె ఆదినారాయణ, తోట సమ్మయ్య, అల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల్లో ఘనకీర్తి చాటిన మేడారం బాలికలు

**సి,ఎం కప్ సూర్యషోటెఖాన్ కరాటేలో బంగారు పథకాలు**
**బాలికలను అభినందించిన రాష్ట స్తాయి టీమ్**
**..ప్రశంసించిన ఎంపిడీఓ, ఎంఈఓ కేశవరావు**



**తాడ్వాయి ప్రభాతవార్త (22 డిశంబర్)** మండలంలోని మేడారం బాలికలు జిల్లాస్తాయి కరాటే పోటీల్లో బంగారుపథకాలు సాదించారు. కొద్దిరోజులకిందట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సి,,ఎం కప్ పోటీల్లో జిల్లాలోనె పసు ట్లేసును సాదించారు.సూర్యషోటొకాన్ కరాటేపోటీలను నిర్వహించగ ఆక్రీడల్లో గెలుపొంది బంగారుపథకాలను సాదించారు. మెడల్స్ ను విద్యార్థులకు ఆవిష్కరించారు. రాష్టకమిటి కూడఅభినందించారు. ఎంపి డీఓ వసూనరాణి, ఎంఈఓ కేశవరావులు విద్యార్థులను అభినందించారు.ఈ ఈకార్యక్రమంలో హెడ్మాష్టర్ సాయి, వార్డెన్ సుమలత ఉపాద్యాయులు, కారాటే మాష్టర్ చందా హన్మంతరావు తదితరులు హాజరైనారు.జిల్లాక్రీడల్లో మేడారం విద్యార్థులు కరాటేలో రాణించడమంటె మాములు విషయంకాదంటున్నారు. జిల్లా పరిదిలోని ఎన్నోపాఠశాల విద్యాథఫాల్గొన్నారు.మేడారంఇంగ్లీష్ మీడీయంకు చెందిన బాలికలు కారాటేలో రాణించడం అంటెమామూలు విషయం కాదంటున్నారు.

## జాతీయ అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది:

*రాజాపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వం్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్, లీడర్షిప్ జాతీయ అవార్డు2024 ను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో టీజేఎస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ అవార్డు తనకు సమాజంలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా త్రిపడి సహిత అయ్యప్ప మహా పడిపూజ

**అయ్యప్ప పాటలు భజనలతో దద్దరిల్లిన పిన్ని వారి వీధి**

**మహా పడిపూజకు 3వేలకు పైగా విచ్చేసిన భక్తులు**

**కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్**

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త):*

వరంగల్ నగరం లోని అయ్యప్ప సుమాంజలి శ్రీ అయ్యప్ప శబరిమలై సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ దంపతుల చేతుల మీదుగా పిన్ని వారి వీధిలో ఫల పుష్ప అలంకరణలో 39వ సారి మహా పడిపూజ త్రిపడి సహిత అన్న ప్రసాద వితరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప నామస్మరణం, పాటలు భజనలతో పిన్ని వారి వీధి మారుమోగింది. . ఈ సందర్భంగా గురుస్వాములతో కలిసి గందె నవీన్ కుమార్ అయ్యప్ప స్వామి పేటతుళ్ళి ఆడుతూ స్వామి వారిని పడి మండపానికి తీసుకొచ్చి అత్యంత



నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి పూజలో పాల్గొనగా వారిని గందె నవీన్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ మహా పడి పూజాలో సుమారు 3వేల మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు వివిధ రకాల పిండివంటలతో బిక్ష, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు సహకరించిన మెడికల్



కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, మార్వాడి సమాజ్, బులియన్ మర్చంట్, పలు వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులకు సభ్యులకు గందె నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, వర్తక వ్యాపారస్తుల తోపాటు పెద్ద ఎత్తున భక్తులు నగర ప్రజలు పాల్గొన్నారు

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

బాలాజీ టెక్నో స్కూల్లో రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగంలోను ముందుంజ వేయలేదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ప్రముఖ భారతీయ గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకైనా గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నదని, గణితం కృత్రిమ మేధ(ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్రిప్టోగ్రఫీ, వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానమని, గణితములో సమస్యలను అధికమించి



పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రజ్ఞులు తేవటం జరుగుతుందని, అందుకే గణితం లేకుండా బ్రతుకు గమనమే లేదన్నారు. అందుకే విద్యార్థులైన వీరు గణితంలో అపారమైన పాండిత్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన అనేక చార్టులు, పజిల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, రామ్మూర్తి, రాజేందర్, రాజు, ఉపేందర్, ఆశ సరిత, అరవిందాచారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో...

నర్సంపేటలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో నేషనల్ మేథమెటిక్స్ డే సందర్భంగా శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత్ సాగర్, ఉపాధ్యాయులు రఘు, సతీష్ రెడ్డి, శైలజ సుమిత్ర, జ్యోతి, శ్రీలత, విజయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి సంగీత్ సాగర్ అందజేశారు.

నెక్కొండలో...

మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌నందు గణిత శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 137 జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి రామానుజన్ చిత్రపటానికి టీచర్స్ మరియు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరం కోమలతమ్మాల్ కుప్పుస్వామి దంపతులకు జన్మించారు. 26 ఏప్రిల్ 1920 సంవత్సరంలో మరణించాడన్నారు. శ్రీనివాస్ రామానుజన్ అతిచిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి, దాదాపుగా 3900 గణిత సమీకరణాలను కనుగొన్నాడన్నారు. రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జి కర్నాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి, టీచర్స్ శ్రీధర్ రాజ్, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో దివ్య పడిపూజ

**-ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన దొంతి**

*నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం యందు ఆదివారం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో దివ్య పడిపూజ పుష్పాభిషేకంలో ఆలయ చైర్మన్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా దివ్య పడిపూజ నిర్వహణలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి పరివార బృందం నూతన వస్త్రాలు స్వీకరించగా గర్భగుడి యందు మూలవిరాట్టు స్వామివారికి పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని దాత శిరస్సుపై ధరించి పదునేటాంబడిపై ఆసీనం చేయగా అన్న ప్రసాదం దోమకుంట్ల సుమతి సదానందం కూతురు అల్లుడు సౌర యాగం పూజా దాతగా ఉండగా భద్రకాళి వరంగల్ ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు బృందం యాగాల పూజలు నిర్వహించగా పడిపూజ దాత పూజా విధానంలో అర్చకులు దేవేష్ మిశ్రా బృందం పాల్గొనగా దివ్య జ్యోతులు వెలిగిస్తూ ఆలయ కమిటీ స్థల దాతలు విశిష్ట దాతలు మహారాజ పోషకులు రాజ పోషకులు అన్నదాతలు పాల్గొనగా



స్థానిక ఎమ్మెల్యే ఆలయ కమిటీ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి దివ్య పడిపూజ మహోత్సవం పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించగా దాత శిరస్సుపై స్వామివారి నైవేద్యం శరణు ఘోషతో స్వామివారికి సమర్పించగా

మాలధార స్వాములకు భక్తులకి నైవేద్యం మహాఅన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అవియుక్త్ రెడ్డి, పెండెం రామానంద్, వేముల సాంబయ్య గౌడ్, చింతల సాంబరెడ్డి, నరేందర్, చెన్నూరు కిరణ్, బానోతు లక్ష్మణ్ నాయక్, ఒర్సు తిరుపతి. కాట ప్రభాకర్, బత్తిని రాజేందర్, ములకల సాంబయ్య, పంబి వంశీకృష్ణ, పేరం రాములు, రూపిక శ్రవణ్ కుమార్, నరేష్, నరసింగరావు, సుమన్, పర్వతమ్మ, రజినిభారతి, రోహిత్, పద్మ, ఆదివారం అన్నదాతలుగా దుబ్బ శ్రీదేవి రమేష్ దంపతుల కూతురు అల్లుడు కల్లూరు నాగజ్యోతి వంశీకృష్ణ జన్మదినం, సింగిరికొండ వీరయ్య అనసూయ జ్ఞాపకార్థం వారి కుమారులు మంద సుమలత రాజు సాయి శంకర్ వైష్ణవి, మల్యాల సోమయ్య జ్ఞాపకార్థం ధనలక్ష్మి వారి కుమారులు తాటికొండ లావణ్య కిరణ్ కుమార్, గంధం సుమన్ రోజా, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్, చెక్రం సాంబమూర్తి కమల, మణికంఠ కాన్సర్స్ వరంగల్ దంపతులు మాధవి వేణుమాధవ్, కంది రజిత అనిల్



రెడ్డి, కొండి మల్లేశ్వరి రాము, స్వాతి చందన్, భూపాతి ఉమాదేవి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

*ఖానాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని బుధరావుపేట తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డెన్ కే.లావణ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మన ప్రేమ క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్యావరణవేత్త మరియు వినియోగదారుల ఉద్యమ నాయకుడు ఠాకూర్ రతన్ సింగ్ మాట్లాడుతూ మనకు కావలసిన వస్తువులు గాని సేవలు గాని అన్నీ మనమే సమకూర్చుకోలేమ కాబట్టి పరస్పరం సమాజంలోని ఇతరుల నుండి నగదుతోగాని, ఆన్లైన్లో గాని డబ్బులు చెల్లించి వస్తువులను సేవలను పొందుతామన్నారు. ఈ విధంగా పొందిన మనకు వస్తువులలో కల్తీ గాని నకిలీ గాని మోసం గాని అసౌకర్యంగానే జరిగినప్పుడు మనకు ఆ వస్తు సేవలను అందించిన వారు బాధ్యత రహితంగా ప్రవర్తించినప్పుడు మనకు శ్రీరామరక్షగా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం రక్షణనిస్తుందని భరోసానిస్తుందన్నారు. మనం వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఆ బిల్లు ద్వారా మనకు జరిగిన నష్టాన్ని మోసాన్ని కన్స్యూమర్ కోర్టు ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా 90 రోజులలో తిరిగి పొందవచ్చునన్నారు. ఈ విషయాన్ని అందరూ ఉపయోగించుకోవాలి కానీ ఈ విషయాలు ఎవరికీ తెలియక పోవడం వల్ల మోసాలు జరుగుతుతూనే ఉన్నాయన్నారు. కాబట్టి విద్యార్థులైన మీరు మూడు తరాలకు చైతన్యపర్చగలరు. మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు మీ స్నేహితులకు జరిగే మోసాలను అన్యాయాలను అరికట్టడానికి వినియోగదారుల హక్కులను తప్పనిసరిగా ఉపయోగించుకునేలా అందరికీ తెలుపాలని మరియు భవిష్యత్తులో మీరు కూడా పెరిగి పెద్దవారైనాక కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వినియోగదారుల జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల వినియోగదారుల అధ్యక్షుడు కే.లక్ష్మయ్య, నర్సంపేట వినియోగదారుల అధ్యక్షుడు బి.ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, ఒట్ ఆఫ్ థాంక్స్ తెలుపగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. తర్వాత పాఠశాల తరపున వినియోగదారుల విద్యార్థుల క్లబ్ 30 మందితో ఏర్పాటు చేశారు.



# భూమికోసం భుక్తి కోసం పోరాటం ప్రజా సంక్షేమమే సిపిఐ పార్టీ....

**జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ ప్రజలకు లక్షలాది ఎకరాలు పంచిన చరిత్ర మాది .... సిపిఐ 100 వ వార్షికోత్సవ్వాలో మండల ప్రధాన కార్యదర్శి..ఊట్కూరు రాములు....**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ అధ్యక్షతన సిపిఐ మండల కార్య దర్శి ఊట్కూరి రాములు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు డిసెంబర్ 26 సిపిఐ పార్టీ కాన్పూర్ లో పుట్టి 2025 డిసెంబర్ 26 కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంలో ప్రజలకు పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల సాగుభూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉంది అని ఆయన అన్నారు అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని ఉద్యమాలు పోరాటం చేసి 4500 మంది యువకులు బలిదానం చేసిన చరిత్ర సిపిఐ కి ఉంది భూమి కోసం భుక్తి కోసం ప్రజా సమస్యల కోసం పోరాడే ది సిపిఐ పార్టీ అని ప్రజలు అ్న ద దండలుగా ఉండడం ఆనందదాయకమని అన్నారు పోరాటాలు ఉధృతం చేసి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఇండ్ల స్థానాలు వచ్చేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు అదే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే కేంద్రమంత్రి వర్గం నుండి భర్తరఫు చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు అమిత్ షా వ్యాఖ్యల ద్వారా భాజపా నిజ స్వరూపం బహిర్గతమైందని ప్రధాని మోదీ సమర్థించడపై ప్రజలు గమనిస్తున్నారని మేకపోలిన పులులు అని బిజెపి నాయకుల నైజాం అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామర వెంకటరమణ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిమ్మల మనోహర్ మర్రి విజయ్ సుర మొగిలి మరి పెల్లి తిరుమల వేముల కుమారస్వామి గద్దం రాజనర్సు పోచయ్య కొండ చరణ్ పెండ్యాల బన్నీ పెండ్యాల అర్జున్ కళ్యాణ్ పాల్గొన్నారు



# ఘనంగా పంచముఖ ఆంజనేయ వార్షికోత్సవం 963 మహిళలతో కోలాట ప్రదర్శ న

## కోలాట ప్రదర్శనకు వరల్డ్ రికార్డు

భీమదేవరపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త:

కొప్పూరు శివారులోని పంచముఖ ఆంజనేయ స్వామి 12వ వార్షికోత్స వం భక్తులు ఘనంగా నిర్వహించారు.. ఆదివారం రోజున పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ ఆవరణలో ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఇనగాల పెద్దిరెడ్డి నేషనల్ కోఆర్డినేటర్ వెంకటరమణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సమాజంలో అందరూ మంచి నడవడికతో మంచి మార్గంలో ప్రయాణించాలని ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పడతాయని అన్నారు. అన్నదాన కార్యక్రమం జరిగిన అనంతరం గతంలో 423 మహిళలతో కోలాట ప్రదర్శన స్పిల్చువల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నమోదు చేసుకోగా 963 మహిళా మణులతో కోలాట ప్రదర్శన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం రికార్డును బ్రేక్ చేసి వరల్డ్ రికార్డు పొందడం ఆనందంగా ఉందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవి, కొప్పూరు మాజీ సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య, హుజురాబాద్ ఎల్కతుర్తి భీమదేవరపల్లి ప్రజాప్రతినిధులు మండల నాయకులు వివిధ ప్రాంతాల నుండి మహిళలు గ్రామస్తులు 2000 భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ కార్పొరేటర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ

వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

వరంగల్ నగరంలోని ప్రముఖ సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తత్తరి లక్ష్మణ్ ను ఆదివారం మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్. మాధవి, డాక్టర్ కే. తిరుపతిరెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి , డాక్టర్ పోలా నటరాజ్ లతో మాట్లాడి లక్ష్మణ్ కు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సంరక్ష హాస్పిటల్ లో అందుతున్న వైద్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్మణ్ పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ తో పాటు కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రాజు , ఏకాంబరం, రఘు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ నగరంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ వరంగల్ సబ్ డివిజన్ లోని రౌడీ షీటర్ల కు ఏసిపి కార్యాలయం ఆవరణలో ఏసిపి మందిరం నాయక్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వరంగల్ సబ్ డివిజన్లోని సమాజంలో రౌడీషీటర్స్ అందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం గాని , భూ కబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఇంతేజార్గంజ్ ఇన్స్పెక్టర్ సుకూరు, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ జె.వెంకటరత్నం, సబ్ డివిజన్ ఎస్సైలు విటల్, నవీన్ కుమార్, సందీప్, సురేష్, శ్రీకాంత్ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందే

**పి పి ఎ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు... గడ్డం రఘు.**

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల జరిగిన పార్లమెంట్లో అంబేద్కర్ పై చేసిన అనుచితవాక్యాలకు వెంటనే వెనక్కి తీసుకొని భారత దేశ పౌరులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే చరిత్ర హీనులుగా మిగులుతారని బిజెపి నాయకులు మనుచరిత్రలో బ్రతుకు తున్నా రాణి లౌకిక వాదాన్ని వ్యక్తిగ రసించుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ను దేశ ప్రజలు తిప్పికొడతారని అన్నారు రాజ్యాంగంలోని రిజర్వేషన్ వలాలను పొంది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు అధికారాన్ని అందించిన ఘనత అంబేద్కర్ ది అని ఈ సందర్భంగా అన్నారుపీ పుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు గడ్డం రఘు తోపాటు హన్మకొండ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసిన భవన నిర్మాణ కార్మికులు...

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్నిమండల భవన నిర్మాణ కార్మికులు రేణిగుంట్ల సాంబయ్య ఆధ్వర్యంలో పాలతో శుద్ధి చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కని అనుచిత వాక్యాలు చేసి ఒక చరిత్ర హీనుడిగా మిగిలాడని అన్నారు భారత రాజ్యాంగ నిర్మించి ప్రజలకు అంకితం చేసి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా భారత రాజ్యాంగ నిర్మాతనే అలా మాట్లాడడం సిగ్గుచేటు అని నీచమైన పరిపాలన బిజెపి పాలకులదని వారు చరిత్ర హీనులుగా మిగిలరని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగర వెంకటేష్ జెల్లి సారయ్య గడ్డం బిక్షపతి చంద్రరావు గడ్డం మొగిలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలనుపరామర్శించిన మాజీ మంత్రి



కొడకండ్ల, డిసెంబరు22 ప్రభాతవార్త : కొడకండ్ల మండలంలోని పలు గ్రామాలలో మృతిచెందిన, అనారోగ్యం పాలైన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా నర్సిగాపురం గ్రామంలో పనస చంద్రమౌళి తండ్రి పాపయ్య ఇటీవల మృతిచెందగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అలాగే కప్పల రాజాలు ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి కుటుంబాన్ని, ఎడునుతుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లవెంకన్న తల్లి అనారోగ్యంతో ఉప్పలమ్మ మృతిచెందారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన్న గట్టిగుర్ల నాగరాజును కుటుంబాలను దయాకర్‌రావు పరామర్శించి వారి కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు. కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, మాజీ జీసీసీ చేర్మెన్ అభిమాన్‌గాంధీ నాయిక్, పట్టణ అధ్యక్షుడు మాసరం వెంకటనారాయణ, పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరసోములు, నాయకులు కప్పల శ్రీనివాస్, ఎలికట్టే సోమన్న, లింగయ్య,పి సమ్మయ్య, హరీష్, మధు, పనస రాజు, యాకేష్, ఇరు గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కొమ్మూరి

నర్మెట, డిసెంబరు22 ప్రభాతవార్త :



నర్మెట మండలంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు బాధితులకు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం అందచేశారు. ఈసందర్భంగా నర్మెటకు చెందిన కన్నెబోయిన రామకృష్ణకు రూ.55వేల విలువైన సీఎంఆర్ చెక్కు అందించగా, బానోత రాఘు కు కృత్రిమకాలు మార్చడానికి గాను రూ. 1.25లక్షల విలువైన చెక్కు, అదేవిధంగా కన్నెబోయిన గుడెం బిక్యతండాకు చెందిన భుక్య సరిత (డిస్కేలు)కు రూ.2.50లక్షల సీఎంఆర్ ఎల్ఓసీలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్‌పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహ్మారెడ్డి, సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, నర్మెట కాంగ్రేస్‌పార్టీ మండలఅధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, ఓబిసి సేల్ మండలఅధ్యక్షుడు బండి అశోక్, కిసాన్‌సెల్ మండలఅధ్యక్షుడు చేవుల పర్షరాములు, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ధరవత్ లక్ష్మీ, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, హనుమంతపురం గ్రామశాఖ అధ్యక్షుడు కాలునాయక్, అశోక్, నర్మెట ఉపాధ్యక్షుడు కొన్నే ఆంజనేయులు, సీనియర్ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**- మణుగూరు ఏరియా అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మణుగూరు ఏరియా పీవీకాలనీల్ అంబేద్కర్ అభిమానసంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావిని అవమానపరిచే విధంగా మాట్లాడడం ఎంతో బాధాకరమన్నారు. ఇప్పటికైనా అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని బాబాసాహెబ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్, సీహెచ్.కాంతారావు, ఆర్.విద్యాసాగర్, శ్రీకాంత్, వి.ముత్యాలరావు, డి.వంశీ, కె.సాయివర్ష, పి.భార్గవసాయి, జాషువ, పాల్, ఈశ్వర్, అభినవ్, బి.వికాస్, డి.యశ్వంత్, అశ్విత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి- టిపిటిఎఫ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

దుమ్ముగూడెం,డిసెంబర్ 22, ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్‌తో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఎడమ కాలు విరిగి (ఫ్యాక్చర్) తీవ్రంగా రక్త స్రావం అయిన ఘటన శనివారం సాయంత్రం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య (73) భద్రాచలం నుండి వచ్చిన ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుండి అతి వేగంతో వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వెంకటారామయ్య కు ఎడమ కాలు (ఫ్యాక్చర్) విరిగి తీవ్రంగా రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన 108 కు ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మాజీ ఎంపీపీని పరామర్శించిన కొమ్మూరి

బచ్చన్నపేట, డిసెంబరు22 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆరుగొండ పరుశురాములు సతీమణి జ్యోతి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జనగామ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందనీ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మండలఅధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, పడమటి కేశ్వపూర్ గ్రామశాఖ అధ్యక్షులు నరసింహయాదవ్, నాయకులు జంగిటి విద్యనాథ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన అమరేశ్వర్ కిషన్

బచ్చన్నపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త :



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మార్యదపూర్వకంగా అమరేశ్వర్, కిషన్ కలిశారు. సీఎం కప్ 2024లో భాగంగా జనగామ మినీ స్టేడియంలో జిల్లా పారాస్పోర్ట్స్ నిర్వహించగా బచ్చన్నపేట మండలకేంద్రంలోని కోడవటూరు గ్రామానికి పి.అమరేశ్వర్ తమ్మడపల్లి గ్రామానికి చెందిన మట్టి కిషన్ జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలోని పారాపోర్ట్స్‌లో భాగంగా దివ్యాంగుల వీల్‌చైర్ క్రికెట్, దివ్యాంగుల వీల్‌చైర్ వాలీబాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. ఈసందర్భంగా వారికి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందనలు తెలియచేశారు.

## కెనాల్ కాల్వ పునరుద్ధరణ పనులు ప్రారంభం

రఘునాథపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త :

బోయినగూడెం నుండి నవాబుపేటకు వెళ్లే కెనాల్‌ను స్థానిక ఎమ్మెల్యే కడియంశ్రీహరి ఆదేశాలమేరకు ఇటీవల మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించడం జరిగింది. ఈ విషయమై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంట్రాక్టర్‌తో మాట్లాడి కాలువ పునరుద్ధరణ పనులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఇట్టి పనులవల్ల సుమారు ఐదువేలఎకరాలు కంచనపల్లి, గబ్బెట, కన్నాయిపల్లి. కోడూరు గ్రామాల రైతులకు ఉపయోగంగా ఉంటుందని, మండల పార్టీ పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్. కావటి భాస్కర్‌యాదవ్, లోనే రవీందర్, కడుదుల హరినాథ్, విజయమేరీ, లక్ష్మారెడ్డి, వి.కనుములవెంకట్ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, కర్నె, అశోక్, లోనే శ్రవణ్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్షులు లోనేసోమాజి, బండివెంకన్న, అశోక్. లోనే లక్ష్మయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.



# ప్రజల సొమ్మును దోచుకునేందుకే గ్రామాల విలీనం

**-మున్సిపాలిటీ గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేటలో భారీ ర్యాలీ,రాస్తారోకో**

**-పట్టించుకోకుండా మౌనంగా ఉన్న ఎమ్మెల్యే**



నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పేద ప్రజల సొమ్మును దోచుకునేందుకు గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు.రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రతిపాదన తెరమీదకి వచ్చిన సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం గ్రామంలో ఆందోళన,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ గ్రామ సీమలను నిర్వీర్యం చేసి పర్యావరణాన్ని దెబ్బతీసేందుకు వ్యవసాయం రంగం,వ్యవసాయ కూలీలను మరింత రోడ్డున పడేసే విధంగా పన్నుల భారాన్ని మోపుతూ పేదలను మరింత పేదలుగా చేసేందుకు ప్రభుత్వం గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టిందని,ఈ ప్రక్రియను ప్రజల అభిప్రాయం మేరకు కాకుండా కేవలం కొంతమంది అధికార పక్ష నాయకుల స్వలాభం కోసమే చేస్తున్నారని అన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు దిగడం సరికాదన్నారు.గత రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చ జరుగుతున్న సమయంలో మాదన్నపేట గ్రామం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు యువజన సంఘాలు యువకులంతా కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అప్పుడు ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజల అభీష్టం మేరకే విలీన ప్రక్రియ ఉంటుందని,ప్రజలు వ్యతిరేకిస్తే విలీన ప్రక్రియ జరగదని అప్పుడు హామీ ఇచ్చారన్నారు.నేడు రాష్ట్ర అసెంబ్లీలో విలీన ప్రక్రియ చర్చ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా గ్రామాలను విలీనం చేయకుండా ఎమ్మెల్యే చర్చలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం ఖాయమన్నారు.ఈ సమస్య పైన గ్రామ ప్రజలందరిని సమీకరించి ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, గ్రామపార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్, అల్లం నరసయ్య, గుర్రం రవి, ఆకుల రాజేందర్, వక్కల రాజమౌళి, కేశెట్టి పెద్ద సాంబయ్య, దానం రాజయ్య, కందికొండ సాంబయ్య, మొలుగూరి ఐలయ్య, కేశెట్టి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరికలు

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో బిజెపి జిల్లా మహిళా మోర్చ నాయకురాలు సుత్రపు సరిత ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి 18వ వార్డుకు చెందిన మండల రాజేష్, కోయ్యేడి మోహన్ బాబు, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లోని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ మేరకు పాపయ్యపేట(ధర్మ తండా) గ్రామానికి చెందిన బోడ ఉదయ్ సింగ్-పావని అలాగే ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కుసా మధు-సృజన వివాహ వేడుకలు జరిగాయి.ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, యూత్ మండల కన్వీనర్ పిఎసిఎస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఇటీవల గ్రామానికి చెందిన అబ్బదాసి యాకయ్య, గిరగావ్ సుభద్రలు అనారోగ్యానికి గురయ్యారు,దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకున్నారు.కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ప్రభుత్వం చెక్కులు మంజూరు చేసింది.అట్టి చెక్కులను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్, ఉప్పరి వీరస్వామి, మండల రవి, కుండే భద్రయ్య, మొర్రి వీరస్వామి, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్, తాళ్ల సమ్మయ్య, కంచ అశోక్, అబ్బదాసి సుధాకర్, కాంగ్రెస్ యూత్ నాయకులు సాయి, వినోద్, జన్ను శ్రీకాంద్ పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి..చదువలమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ.మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం 1998-99 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన 40మంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు.25 సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకొని అలింగనం చేసుకొని చదువులు నేర్చుకున్న తరగతి గదులను ఒక్కసారి తిరిగి గతంలో జరిగిన వాటిని నెమరువేసుకున్నారు.అనంతరం చదువు నేర్పిన గురువులకు సన్మానం చేశారు.ఒక్కొక్కరు వివిధ స్థాయిలలో స్థిరపడ్డారు.ఈ కార్యక్రమంలో వేదవరత్, గడిదాసు రాజు, బొజ్జం శ్రీనివాస్, అరుంధతి, రమ, కిషోర్, వెంకటేష్, కోటి, ప్రకాష్ రాజ్, రాజు, వేణు, పవన్, వీరన్న, సుహాసిని, కొంగర రవి, రాజేష్, రజిత, సరిత, స్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

నెక్కొండ, డిసెంబర్, 22, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జువాజీ మాణిక్యం మనువడి ప్రథమ పుట్టినరోజు వేడుకలకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, వనం ఏకాంతం, డాక్టర్ దంతాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.స్థానిక జాగృతి విద్యాలయంలో 1994 నుండి 2004 చదువుకున్న విద్యార్థులు కలిసి చిన్ననాటి మిత్రులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఈగ అచ్యుత్ శంకేష్ రంజిత్,గేదగాని రాజు, కార్తీక్, నీరటి శివకుమార్, అల్లి సతీష్, సిద్దు, చిరంజీవి, మరాటి రాజు, నాంపల్లి సందీప్, వాకిటి అశోక్, ఆకారపు రాజు, గొట్టె స్వప్న, కందగట్ల స్వప్న, శివరాణి, సునీత, మమత, సరిత పాల్గొన్నారు.

**సిద్దార్థ గురుకులంలో...**

అలాగే స్థానిక సిద్దార్థ గురుకులంలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనంలో సిద్దార్థ వ్యవస్థాపకులు కంది గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు మోతె ఇంద్రసేనారెడ్డి, నల్లా భారతి, సుధాకర్ రెడ్డి, రవీందర్, సుభాషిణి, ఉషారాణి, యాకూబ్, రంజాన్ అలీ, శ్రీనివాస్ రెడ్డి, సూరయ్య, భద్రయ్య, శ్రీనివాస్ రావు, ప్రభాకర్, కొమురయ్య, జగన్, కుమారస్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నెక్కొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రైలు ప్రమాదంలో మృతి చెందిన గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.ఆదివారం ఉదయం 10:45 గంటల కన్నా ముందు ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు(30-35) ఎలుగురు-నెక్కొండ రైల్వే స్టేషన్‌ల మధ్య ప్రాంతంలో ఏదో గుర్తు తెలియని రైలు బండి నుండి పడడం వల్ల తలకు బలమైన రక్త గాయామై డౌన్ లైన్ ట్రాక్ పక్కన ఉన్న మోరీ నందు పడి చనిపోయినట్లున్నది.మృతుడు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, టీషర్ట్ ధరించి ఉన్నాడు.మృతుడు 5,6 ఎత్తు కలిగి ఉండి శరీరం ఉబ్బిపోయి,పురుగులు పడి గుర్తుపట్టుటకు వీలులేని విధంగా తయారైనది అని తెలిపారు.మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు గాని గుర్తింపు పత్రాలు గాని లేవన్నారు.శవాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపర్చనైనది. ఏమైనా వివరాలు తెలిసినచో 8712658590,8712658585కి తెలియపరచగలరు.

## న్యూఇరా పాఠశాల లో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు

ఖమ్మం డిసెంబర్ 22, ప్రభాత వార్త:

జ్ఞానం, అధ్యయనమును కలిపి "గణితం" అని వ్యవహరిస్తారు. ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తను అపార మేధా సంపత్తి తో చిటికెలో పరిష్కరించి ప్రశంశలు అందుకున్న శ్రీనివాస రామజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అత్యంత చిన్న వయస్సులో గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ "మ్యాథ్స్ జీనియస్" గా పేరుగాంచారు. ఆయన జీవితం ఆధారంగా "ద మ్యాన్ హు న్యూ ఇన్ఫినిటి" పేరుతో సినిమాను కూడా తీయబడినదని "మ్యాథ్స్ డే" ని పురస్కరించుకొని స్థానిక న్యూఇరా పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన మేథమేటిక్స్ వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన నిర్వహించబడినది. విద్యార్థులు పైథాగరస్ సిద్ధాంతం, త్రిభుజాలు, చతుర్భుజాలు, త్రికోణమితి, పజిల్స్, మేథమేటికల్ గేమ్స్, వృత్తాలు, వర్గ సమీకరణాలు, సంఖ్య లలో అమరికలు, సంభావ్యత వంటి అనేక అంశాలపై ఎగ్జిబిట్స్ ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ డా పి. భూమేశ్వరరావు పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రతి ప్రాజెక్టును తిలకించి, వారు రూపొందించిన తీరు, పనిచేయు విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామానుజన్ ప్రపంచానికి అందించిన గణిత మెళుకువలను విద్యార్థులకు వివరించారు. గణితం యొక్క అధ్యయనం, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తుంది, విశేషణాత్మక సామర్థ్యాలను పెంచుతుంది. విద్యార్థులు సమస్యలను విడదీయడం, నమూనాలను గుర్తించడం మరియు సమాచార నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు. గణితం ద్వారా సమస్య పరిష్కారం, క్రిటికల్ థింకింగ్, ఆర్థిక అక్షరాస్యత, సమయ నిర్వహణ, కాగ్నిటివ్ డెవలప్మెంట్ వంటి అంశాలపై అవగాహన వస్తుందని అన్నారు. గణిత ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



## జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు



## ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టులను ఆవిష్కరించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 31 నఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను ఆదివారం యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు



ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్ , ఫుడ్ స్టాల్స్ , ఫన్ ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మన్సెస్ , లైవ్ దాండియా పెర్ఫార్మన్సెస్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ప్రాంక్స్ ఉపేందర్ , సాయి కళ్యాణ్ , నజీర్ , ఖమ్మం అప్డేట్స్ పవన్ , బలరాం , దీపక్ , ప్రవీణ్ , గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## పేదలకు చీరలు , దుప్పట్లు పంపిణీ

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ తండ్రి ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ చర్చ్ గుట్టల బజార్ నందు పేదలకు చీరలు , దుప్పట్లు పంపిణీ



చేశారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది . అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు తెలపనేని అంతోని ఈ కార్యక్రమాన్ని ఖమ్మం పిఠాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం . ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందదాయకము అని పేర్కొన్నారు . అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్ , కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు .

## అలరించిన సినీ సంగీత విభావరిని

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరి ంచింది తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. . ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తం , రెల్లి పున్నయ్య , ఎస్వీ రమణ , ఆకుల గణపతి రాజు , సత్యానందం , ప్రకాష్ , వంజా మాలతి , సుధారాణి , శ్రీదేవి ల చే చక్కని సుమధురమైన ఘంటసాల సినీ గీతాలు ఆలపించారు



# సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన..

## కలెక్టరేట్ ముందు చీపుర్లతో ఊడ్చిన ఉద్యోగులు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు విమలక్క సంఘీభావం

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త

డిసెంబర్ 22గత 12 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరానికి ప్రజా ఉద్యమాల పోరాట వనిత విమలక్క వచ్చి సంఘీభావం తెలిపి న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ అయిన పే స్కేల్ ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారి ఉద్యమంలో భాగమై పోరాడుతానని ప్రకటించారు . ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చీపుర్లతో రోడ్లు ఊడుస్తూ వారి నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, అదనపు ప్రధాన కార్యదర్శి అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల, మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్22,ప్రభాతవార్త: గత 17రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షునితో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గత



ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కష్ట సుఖాలు తెలిసిన వారు అని త్వరలో సమగ్ర శిక్షా ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలోనే అందరి సమస్యలు తీరుస్తున్న ముఖ్యమంత్రి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యను కూడా త్వరలోనే తీరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఖాదర్, భాస్కర్‌రావు, ప్రభాకర్, అనిల్, రాజశ్రీ, నవీన్, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## గత ప్రభుత్వం అరాచక బాటలోనే నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గార్ల, డిసెంబర్22 ప్రభాతవార్త:



గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ విమర్శించారు. అఖిల భారత విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 20న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో కుడి కాలుబొటన వేలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరి కృషి ఉందని అందులో మా విద్యార్థుల పాత్ర ఉందని కాని ప్రభుత్వంలోకి రాగానే విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటునే గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రాచరిక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరితే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో కాలు బొటనవేలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వంనకు ఇది సరియైన పద్ధతి కాదని సూచించారు.

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త: తెలంగాణ ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. ఆదివారం వారు తెలిపిన వివరాల ప్రకారం కురవి మండలం మొగిలిచెర్ల గ్రామానికి చెందిన ఖమ్మంలో నివాసం ఉంటున్న ఇరుకులపాటి నాగేశ్వరరావు, హన్మకొండ జిల్లాకు చెందిన మండల సహోదర్‌రెడ్డిలు ఇద్దరు కలిసి ఉద్యోగాలు ఇప్పిస్తామని మబ్బుపెట్టి రూ.ఒక కోటి 76లక్షలు వసూలు చేసి ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇచ్చారని చీటింగ్ కేసులో వారిని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరుచడం జరిగిందన్నారు. విచారణ చేపట్టి మిగిలిన నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని సిఐ తెలిపారు. ఇట్టి కేసులో చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్యను, పట్టణ సిఐ దేవేందర్‌ను, ఎస్సైలు దీపిక, విజయ్, కానిస్టేబుళ్లు సుధీర్, గణపతిలను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అభినందించారు.

## సిపిఎం ఇంటింటి సర్వే

కురవి,డిసెంబర్22,ప్రభాతవార్త:



ప్రజా సమస్యల అధ్యయనంకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వే ఆదివారం స్థానిక చెంప కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలకు ధరఖాస్తులు పెట్టుకున్నా కొంతమంది పేర్లు ఆన్‌లైన్‌లో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి వెనుకబడిన తరగతుల వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. రేషన్‌కార్డుల, ఆసరా పెన్షన్‌లు వెంటనే మంజూరు చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిల హామిలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, ఆమెడ నాగయ్య, కోనేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈసం రవి భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసం రవి ఆదివారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లకు రవి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కారుపోతుల రామ్మూర్తి, తీగల వెంకటయ్య, బొడ సాయికృష్ణ, గట్టు శ్రీనివాస్, ఈసం రామ్మూర్తి, రామయ్య, రాజా, రామయ్య, శ్రీను, బాలరాజు, రాంబాబు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితదినోత్సవం

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త:




శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కుమారస్వామి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం గణిత లెక్చరర్ రాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సంతోష్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల మహాదండోరాను విజయవంతం చేయాలి

మరిపెడ,డిసెంబర్22,ప్రభాతవార్త:



ఎస్సి వర్గీకరణ అమల్లోకి తేవాలని కోరుతూ జనవరి 27న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల మహాదండోరాను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంత గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా మనువాదులు కుట్రలు చేస్తున్నారన్నారు. 30ఏళ్లుగా జరుగుతున్న ఉద్యమంలో నేడు మన లక్ష్యసాధన దిశగా జాతి కళాకారులు, నాయకులు ముందుకు వచ్చి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాలన్నారు. కళాకారులు ఏకమై సంఘటిత శక్తి మన జాతిని పల్లెపల్లెలో చైతన్యం రగల్చాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు కంచనపల్లి దయాకర్, దూడపాక వెంకన్న, కొండ్రు పరుశురాములు, సునిల్, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి రైతు మృతి

కురవి,డిసెంబర్22,ప్రభాతవార్త: సీరోలు మండలంలోని సక్రాంనాయక్ తండాకు చెందిన తేజావత్ శ్రీను(38) అప్పుల బాధ తట్టుకోలేక శనివారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించాడు. మృతుని సోదరుడు తేజావత్ శక్రు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అవాంఛనీయ పరిణామాలకు కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలి

గార్ల, డిసెంబర్22 ప్రభాతవార్త:




ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న రైతునాయకుడు జగజిత్‌సింగ్ దలేవాల్ ఆరోగ్యపరిస్థితి క్షీణించిందని, ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు జరిగితే కేంద్రప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్రఅధ్యక్షులు మామిడాల భిక్షపతి, ప్రధానకార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తు ఆదివారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత 19రోజులుగా పంజాబ్‌సరిహద్దులలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని రైతుసమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం పనికిరాదని, రైతునాయకుడు దలేవాల్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి క్షీణించిదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నిజమైన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను అంగికరించాలని, మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన కొత్తవ్యవసాయ మార్కెట్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, జైల్లోఉన్న రైతుద్యమకారులను వెంటనే విడుదల చేయాలని, రైతుసంఘాలతో సమస్యలపై చర్చించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు మోకాళ్ళ మురళీకృష్ణ, గుజ్జు దేవేందర్, బొమ్మిడి సాంబయ్య, బాలరాజు, పాకవెంకన్న, నాదెల శ్రీనివాస్, గౌని భద్రయ్య, గుడిపుట్టు శంకర్, బోసు బజారయ్యా, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు, తదితరులున్నారు.

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

పర్వతగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిళ్ల చెన్నయ్య, సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూడో బంగారు పతక విజేత యశ్వంతిక

నర్సింహులపేట,డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బాల్యం శివరంజనిశ్రీనివాస్ కూతురు యశ్వంతిక మహబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఅర్ స్టేడియంలో శనివారం జరిగిన సిఎం కఫ్ పోటీలలో 44 కేజీల విభాగంలో బంగారు3 పతకం సాధించి రాష్ట్రస్దాయికి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...తన కూతురు కరీంనగర్ జిల్లాలో రిజినల్ క్రీడా పాఠశాలలో 8వ తరగతి చదువుచుందన్నారు. 2024 అక్టోబర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో జాతీయస్దాయి పోటీల్లో 40కేజీల విభాగంలో ప్రతిభ చాటిందని, వరంగల్ జరిగిన ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్దాయి పోటీలో బంగారు పథకం సాధించిందన్నారు. అంతర్జాతీయ వేదిక ఒలంపిక్సు క్రీడల్లో దేశానికి బంగారు పతకం తేవాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. కాగ యశ్వంతికకు గ్రామప్రజలు శుభాకా ంక్షలు తెలుపుతున్నారు.



## తొర్రూరు వార్త



## విద్యుత్‌షాక్‌తో పోస్టుమెన్ మృతి

నెల్లికుదురు,డిసెంబర్ 22,ప్రభాతవార్త

మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలోని తన ఇంటిలో విద్యుత్‌షాక్‌తో పోస్టుమెన్ మృతిచెందినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...రాజుకొత్తపల్లి గ్రామానికి చెందిన అబ్బాస్ అలీ (59),వృత్తిరీత్యా పోస్టుమెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆదివారం ఉదయం సమయంలో తన ఇంటిముందు ఉన్న రేకులపై కోతులు ఎగురడంతో రేకులు కిందికి జారడంతో రేకుల పందిరికి అమర్చిన కరెంట్‌వైరు షార్టు సర్క్యూట్ కావడంతో అది గమనించక రేకుల పందిరిని సరిచేస్తున్న క్రమంలో చేతులకు విద్యుత్‌షాక్ రావడంతో కిందపడి చనిపోయాడని మృతుని బార్య యాకుబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఈసం సురేష్ నాలుగో వర్ధంతి సంతాపసభ

గంగారం డిసెంబర్ 22ప్రభాతవార్త

గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషిచేసి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచిగా తన భార్యను మండల జెడ్పిటిసి గా గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చిన ఈసం సురేష్ 4 వ వర్ధంతి సంతాప సభను తను స్వగ్రామం చింతగూడెం లో ఏర్పాటు చేసి ఈ కార్యక్రమనికి ఆదివారం కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు, వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి ఈసం రామ, వైస్ ఎంపిపి విరభద్రవ ోతయ్య, న్యూడెమోక్రసీ మండల నాయకుడు పుల్లన్న, పాల్గొని సురేష్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళుర్పించారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాదారపు కొమురయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండాగాని శ్రీధర్, ఈసం అశోక్, యూత్ నాయకులు గిరగాని ప్రవీణ్, బొజ్జ, సురేందర్, క్రాంతి, సేవాలాల్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## .శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

### అశేష భక్తుల నడుమ వైభవంగా లక్ష కుంకుమార్చన

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రాచీన విశిష్టత కలిగిన శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తుల నడుమ జరిగింది. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో భక్తుల గోత్ర నామాలు, శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు జరిపి మహిళా మణులు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. దోసపాటి నరసింహమూర్తి, శోభారాణి దంపతుల ద్వారా వచ్చిన లక్ష కుంకుమను పుర వీధుల్లో ఊరేగింపుగా మేళ తళాలతో దేవాలయానికి తీసుకొచ్చారుఅనంతరం గోదాదేవి మూలమూర్తులకు పంచామృ తాలతో, పంచసూ క్తులతో అభిషేకం జరిపి పట్టు వస్త్రాలు పూలు, తులసి మా లలతో



ప్రత్యేక అలంకరణ చేసారు. 10 మంది రుత్వికులు వేద పఠనం చేయగా, పదిమంది అర్చక స్వాములు అమ్మవారికి లక్ష కుంకుమను అలంకరింపజేశారు. అలాగే క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో సహస్రనామ పూజ చేశారు. తర్వాత రుత్వి కులను, అర్చకులను భాగవత భక్త మండలి మహిళా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, మహిళలు వంకాయల పద్మ, గర్రె భారతమ్మ, వెన్న పద్మ మొదలగు వారు పాల్గొన్నారు...

## ఎంపీ ఈటెలను కలిసిన ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం భూ నిర్వాసిత రైతులు

చౌటుప్పల్, డిసెంబర్, 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణం మీదుగా నిర్మించతలపెట్టిన ట్రిపుల్ భూ నిర్వాసిత రైతులు ఆదివారం బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి విన్నవించారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలో మీటర్ల దూరంలో భూ సేకరణ చేపడ ుతున్న ప్రభుత్వం ఉత్తర భాగంలో కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేయడంతో చౌటుప్పల్, వలిగొండ, భువనగిరి, గజ్వేల్ తదితర ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దక్షిణ భాగంలో చేపట్టిన విధంగానే ఉత్తర భాగంలో సైతం 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడంతో చౌటుప్పల్ తదితర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు మారుపాక లింగంగౌడ్, దబే ్భటి రాములుగౌడ్, జాల వెంకటేశం యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, జాల జంగయ్యయాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్, జోసెఫ్, కార్తీక్, కనకరాజు తదితరులున్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (గిళీ గీగినీ) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను గిళీగీగినీ హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో ఈ రోజు సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు., ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో సమీక్షతోపాటు చర్చ నిర్వహించడం జరుగు తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుం ని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తోపాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు కె.జంగయ్య, చావ రవి లు హాజరవుతారని . ఈ మహ ాసభల్లో 1.భారత ఆర్థిక వ్యవస్థ లో ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్



ప్రసంగిస్తారని 2.విద్యలో రాజ్యాంగ విలువలు".. అనే అంశంపై ఆం ధ్రజ ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ .3."జాతీయ విద్యా విధానం ప్రభుత్వ విద్య పై ప్రభావం".. అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రివిగీ జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల, చిక్కుళ్ల గోవిందు, ఏ రాజశేఖర్ రెడ్డి, జె.కిరణ్ బాబు, వి. రామకృష్ణ, ఎం. రాజశేఖర్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఐ.జ్యోతి, ఆర్. రామకృష్ణ, జి. స్రవంతి, గోవింద శ్రీను, ఎం. చంద్రశేఖర్, చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పి.వీరాస్వామి చిరంజీవి, డి.శ్రీనివాస రెడ్డి, కె.చంద్రశేఖర్, ఎ.వీరస్వామి, ఆర్.నర్సయ్య, ఎ.నాగమణి, పచ్చిపాల సైదులు, ఎ.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా ఆధ్వర్యంలో జోనల్ క్లబ్ చైర్మన్ నాంపల్లి రమేష్‌గుప్తా–సంగీత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కస్తూరిబా స్కూల్ మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ భవన్‌లో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. వంద ఆదివారాలు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించిన డా॥సంధ్యారాణి శ్రీనివాస్‌చారిలను ట్రస్టు చైర్మన్ దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, కార్యదర్శి మొగుదాల రమేష్‌గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్నాథం, ఎండి.అతహర్‌పాషా, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, వేముల నరసింహా, సిలివేరు మంగయ్య, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, దాచెపల్లి శ్రీనివాస్, సురోజు సత్యనారాయణచారి, నరసింహా, జానీ తదితరులున్నారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలోనే అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటి వరకు అటు వైపుగా అడుగులు వేయకపోవడం బాదాకరమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావన్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న మేడ్చల్‌లో నిర్వహించతలపెట్టిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో మాదిగలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంయుఎఫ్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ నాయకులు చీమకంట్ల శ్రీనివాస్, ఎర్ర గౌతమ్, బొడ్డు గణేష్, ఎర్ర శంకర్, బర్రె సుధాకర్, పిల్లి సాగర్ తదితరులున్నారు.



# వాడుకలోకి రాని డార్మెటరీ హాల్

### ఆరుబయటే విద్యార్థుల

### భోజనాలుబాలురఉన్నతపాఠశాలలో పరిస్థితి

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



అసంపూర్తిగా ఉన్న నిర్మాణంతో డార్మెటరీ హాల్ ఉపయోగంలోకి రాకపోవడంతో విద్యార్థులు ఆరుబయటనే ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేయాల్సిన పరిస్థితి గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలలో నెలకొని ఉంది. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద ప్రభుత్వ నిధులతో మంజూరైన ఈ డార్మెటరీ హాల్ నిర్మాణం తుదిదశకు చేరి నిలిచిపోయింది. హాల్ చుట్టు రక్షణగా జాలీ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ పనులు జరగకపోవడంతో దానిని ఉపయోగంలోకి తేకుండా అలాగే ఉంచారు. కాగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు పాఠశాల మైదానంలో ఎక్కడపడితే అక్కడ కూర్చొని భోజనాలు చేస్తున్నారు. క్రమశిక్షణలేని పరిస్థితి చోటు చేసుకుంటున్నది. ఈ డార్మెటరీ హాల్ పక్కనే ఉన్న కిచెన్ షెడ్డును కూడా వంట చేయడానికి ఉపయోగించకుండా హాల్‌కు దూరంగా తరగతి గదుల సమీపంలో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. అసంపూర్తి దశలో ఉన్న డార్మెటరీ హాల్‌ను పూర్తి చేయించే దిశగా అధికారులు ధృష్టి సారించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలిసింది. పైగా తమకు చేసిన వరకే బిల్లులు రాలేదని నిర్మాణ భాధ్యులు చెపుతున్నట్లు ఉపాధ్యాయులు అంటున్నారు. డార్మెటరీ హాల్ మాటేమో గాని అప్పుడప్పుడు సమావేశాలకు, ఇతర పాఠశాల కార్యనక్రమాలకు మాత్రం ఈ హాల్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తున్నది. కాగా మధ్యాహ్నభోజన సమయంలో హాల్ ఉండి కూడా విద్యార్థులు ఆరుబయట భోజనం చేయడంపై హెచ్‌ఎం సదాశివను ప్రశ్నించగా హాల్ అసంపూర్తిగా ఉన్నందువల్లనే దానిని ఉపయోగించడం లేదని తెలిపారు. కోతుల బెడద ఉనన కారణంగా హాల్ చుట్టు జాలీ ఏర్పాటు చేస్తే తప్ప దానిని ఉపయోగించే పరిస్థితి లేదన్నారు. ఏది ఏమైనా ఒక లక్ష్యంతో నిర్మించిన డార్మెటరీ హాల్ ఉపయోగంలోకి రాకుండా అలంకార ప్రాయంగా ఉన్న తీరు అధికారుల పని తీరును ప్రశ్నిస్తోంది. డార్మెటరీ హాల్‌ను ఉపయోగించకున్నా మధ్యాహ్నభోజన సమయంలో విద్యార్థులను ఒక క్రమశిక్షణగా కూర్చోపెట్టి భోజనాలు చేయించాల్సిన అవసరం కూడా పాఠశాల వర్గాలకు ఉందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అసంపూర్తి దశలో ఉన్న డార్మెటరీ హాల్ పనులు వెంటనే పూర్తి చేయించి దానిని ఉపయోగంలోకి తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# దుల్లుదుల్లయిన తారు రోడ్డు

### పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

### వాహనదారుల తంటాలు

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

తమ శాఖకు చెందిన బిటి రోడ్లు ధ్వంసమై గోతులమయంగా మారినా, రోడ్లపై బుంగలు పడి ప్రమాదకరంగా మారినా ఆర్అండ్‌బి అధికారులకు మాత్రం పట్టింపుండదు. ప్రమాదకరమని తెలిసినా తప్పని పరిస్థితుల్లో వాహనదారులు తంటాలు పడుతు ఆ రోడ్లపై ప్రయాణించాల్సిన అగత్యం తప్పదు. కొత్తగా రోడ్డు వేసే మాట అటుంచితే ధ్వంసమైన చోట రోడ్డును సరిచేసి వాహనదారులు ఇబ్బందులను తొలిగించే దిశగా కనీస ప్రయత్నం చేయకపోవడం వాహనదారులను అసహనానికి గురి చేస్తున్నది. నెలల తరబడిగా ఇలాంటి సమస్యలు రోడ్లపై ఉంటున్నా ఎందుకు పట్టించుకోవడంలేదో తెలియని దుస్థితి నెలకొని ఉంది. వాహనదారుల భాధలు చూడలేక ఎవరోఒకరు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినా అది మూన్నాళ్ల ముచ్చటగానే మారిపోతున్నది. గూడూరు మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయానికి ఎటు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రధాన రోడ్లపై నెలకొని ఉన్న ఇబ్బందులను సరిచేయడంలో ఎందుకు నిర్లక్ష్యం రాజ్యమేలుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గూడూరు-కేసముద్రం మార్గమధ్యంలోని వడ్డెరగూడెం సమీపంలోని జిసిసి పెట్రోల్‌బంక్ వద్ద రోడ్డు అధ్వాన్నంగా తయారై యేడాదిపైనే అయింది. పూర్తిగా కంకర పైకి లేచి గోతుల మయంగా మారింది. దుల్లుదుల్లయిన తారు రోడ్డును చూసి భయపడని వాహనదారుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. డిపార్ట్‌మెంట్ వారు ఇక్కడి దుస్థితిని పట్టించుకోని పరిస్థితిలో నాలుగు మాసాల క్రితం గూడూరు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. క్రషర్ మిక్సింగ్ మెటీరియల్‌తో పాటు డస్ట్‌ను పోయించి చదను చేయించారు. దీంతో కొంతకాలం వాహనదారులకు ఇక్కడ ఇబ్బంది తొలిగిపోయినా మళ్లీ ఇప్పుడు యదాతథస్థితికి చేరింది. ఈ మార్గంలో అక్కడ ఒక్కచోటునే కాకుండా ఇంకొన్ని చోట్ల కూడా రోడ్డు దెబ్బతిని ఉందని వాహనదారులు చెపుతున్నారు. అదేవిధంగా గూడూరు-నెక్కొండ మార్గంలోని గుండెంగ గ్రామం వరకు మధ్యమధ్యలో కూడా రోడ్డు అక్కడక్కడ దెబ్బతిని ఉంది. ప్రధానంగా పాకాలవాగు వంతెన దాటిన తర్వాత ఓ ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డుపై రెండు మాసాల క్రితం బుంగ పడింది. ఆ విషయం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టగా పత్రికల్లో కూడా ప్రచురితమైంది. అయినా దానికి మరమ్మతులు చేపట్టి సమస్యను సరి చేయడంలో ఇప్పటి వరకు ధృష్టి సారించని పరిస్థితి ఉంది. ఆర్అండ్‌బి శాఖకు గూడూరులో ఒక కార్యాలయం...దాని పరిధిలో పర్యవేక్షక అధికారులు ఉండి కూడా సమీపంలోని రోడ్ల నిర్వహణ పట్ల ధృష్టి సారించకపోవడం విచారకరమని, ఇప్పటికైనా దెబ్బతిని ఉన్న చోట్ల రోడ్లను బాగు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కోల్పోయిన రైతుకు మిత్రుల సాయం

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

ధాన్యం నింపి ఉన్న బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లి భాధలో ఉన్న రైతుకు అతని పాఠశాల మిత్రులు ధైర్యం చెప్పి తమ వంతు సాయమందించారు. ఇది మండలంలోని బొద్దుగొండ శివారు మల్లన్నగూడెం గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మల్లన్నగూడెం గ్రామానికి చెందిన పులుసం సురేష్ తనకున్న ఆరెకరం పొలంలో పండించిన ధాన్యాన్ని 12 బస్తాల్లో నింపి పెట్టాడు. మరుసటి రోజు వాటిని తీసుకువెళ్లొచ్చని ఇంటికి వెళ్లిన సురేష్ తెల్లవారి పొలం వద్దకు వెళ్లేసరికి అక్కడ బస్తాలు కనిపించలేదు. చోరికి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కాగా ధాన్యం పోయిన భాధలో ఉన్న సురేష్‌ను అయన ఎస్ఎస్‌సి (2004-05 బ్యాచ్) మిత్రులు పలువురు కలిసి పరామర్శించారు. ధైర్యం చెప్పి తాత్కాలిక సాయంగా బియ్యం బస్తాలు, కూరగాయలు, వంట సామాను అందజేసారు. కార్యక్రమంలో బొద్దుగొండ మాజీ ఉపసర్పంచ్ గజ్జి యాకయ్య, ఎల్లెంకి వెంకటేష్, నరసింహ, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

*కేసముద్రం, డిసెంబర్ 22. ప్రభాతవార్త*



పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందంజలో ఉండాలని మహబూబాబాద్ కోర్టు పిపి చిలకమారి వెంకటేశ్వర్లు అన్నారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన పద్మశాలి సంఘం మండలశాఖ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలీలు ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, ఉపాధ్యక్షుడు సామల ఉపేందర్, కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య, కోషాధికారి మామిడాల శ్రీనివాస్‌తో పాటు చిట్యాల వీరన్న, చలమల్ల కిరణ్, సామల రమేష్, అందె సాంబయ్య, సామల లింగమూర్తి, మాద కుమార్, మిడతన ప్రకాష్, సాంబమూర్తి, శ్రీనివాస్, శంకరలింగం తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమ కళాకారులను గుర్తించడం హర్షణీయం

*కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



నిరుద్యోగులుగా ఉన్న తెలంగాణ ఉద్యమ కళాకారులను గుర్తించి వారి గురించి చట్ట సభల్లో మాట్లాడడం హర్ష ణీయమని మండలానికి చెందిన ఉద్యమ కళాకారులు అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాలని శాసనమండలిలలో ప్రస్తావించడం నిరుద్యోగ కళాకారులకు మనోధైర్యాన్నిచ్చిందన్నారు. కళాకారుల పట్ల సానుకూలంగా స్పందించిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతగా కళాకారులు ఆదివారం కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్లెక్సీకి పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో మండలంలోని నిరుద్యోగ ఉద్యమ కళాకారులు భూక్య శ్రీనివాస్, భూక్య బాలు, తరాల సంపత్ పాల్గొన్నారు.

## మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ ఆదా

*కేసముద్రం రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త:*

వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ విజయ్ అన్నారు. ఆదివారం మండలంలోని కల్వల గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వినియో గదారుల అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అవుతుందని ప్రయోగాత్మకంగా రైతులకు చూపెట్టడం జరిగిందన్నారు. ఆటోమెటిక్ స్టాటర్‌లు వాడడం వలన విద్యుత్ నియంత్రణ పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాధాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నాణ్యమైన తీగెలు వాడడం, ఇంట్లో, బావుల వద్ద ఎర్తింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగెలను ఏర్పాటు చేస్తే పివిసి పైప్‌లను వాడాలన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులు మరామత్తు పనులు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రావుల మురళి, ఎఈ రాజు, లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీను, లైన్‌మెన్ శ్రీనివాస్, యశ్వంత్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ ఆదా

*కేసముద్రం రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త:*

వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ విజయ్ అన్నారు. ఆదివారం మండలంలోని కల్వల గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అవుతుందని ప్రయోగాత్మకంగా రైతులకు చూపెట్టడం జరిగిందన్నారు. ఆటోమెటిక్ స్టాటర్‌లు వాడడం వలన విద్యుత్ నియంత్రణ పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాధాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నాణ్యమైన తీగెలు వాడడం, ఇంట్లో, బావుల వద్ద ఎర్తింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగెలను ఏర్పాటు చేస్తే పివిసి పైప్‌లను వాడాలన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులు మరామత్తు పనులు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రావుల మురళి, ఎఈ రాజు, లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీను, లైన్‌మెన్ శ్రీనివాస్, యశ్వంత్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వెంకటస్వామి

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**ఘనంగా కాక వెంకటస్వామి వర్ధంతి వేడుకలు**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి గొప్ప రాజకీయ వేత్తని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెంకటస్వామి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం "స్టేట్ ఫంక్షన్" గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలు, శ్రామిక వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన గొప్ప రాజకీయవేత్తని ఆయన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఉత్తమ అవార్డు పొందిన నర్సంపేట రైతు

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

యాదగిరి గుట్టలో గ్లోబల్ ఫామిలీ,గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ సంస్థ వారిచే జాతీయ ఉత్తమ రైతు అవార్డ్ పొందిన మల్లాడి రవీందర్ రెడ్డి దంపతులు.నర్సంపేట మండలం రాజపల్లి గ్రామానికి చెందిన ఈ రైతు 20 ఆవులను పోషిస్తూ ఆవు పేడ మరియు ఆవు మూత్రంతో సేంద్రియ వ్యవసాయం చేస్తూ వాణిజ్య పంటలతో పాటుగా చిరుధాన్యాలు అయిన కొర్రలు,సజ్జలు,అండ్రు కొర్రలు,రాగులు,పెసర,మినుము,బొబ్బర,కంది మొదలైన పంటలు సేంద్రియ పద్ధతులతో సాగు చేస్తున్నందుకు ఆదివారం ఉత్తమ రైతు అవార్డ్ పొందారు.



## క్షేత్రస్థాయిలో షెడ్యుల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి

మహబూబాబాద్,డిసెంబర్22,(ప్రభాతవార్త):

ఎన్నికల కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యుల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని ఎలెక్టోరల్ అబ్జర్వర్ బాలమాయాదేవి అన్నారు. ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 లను వెంటనే పరిష్కరించాలన్నారు. దివ్యాంగ ఓటర్లను గుర్తించాలన్నారు. షెడ్యుల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి సలహాలు, సూచనలను ఎన్నికల కమిషన్ కు పంపాలన్నారు. నాణ్యమైన ఓటరు ఎపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు. ఓటరు అవగాహనపై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్ ద్వారా డిగ్రీ కాలేజీస్, ఇంజనీరింగ్, ఫార్మసి, మెడికల్ కాలేజ్



అన్ని విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటుహక్కుపై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పెసల్ సమ్మరి రివిజన్ కు సంబంధించి షెడ్యుల్ ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలక్టోరల్ అబ్జర్వర్ కు వివరించారు. అనంతరం పట్టణంలోని బాలికల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. మెనూను పాటించాలన్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని 100శాతం ఫలితాలు వచ్చే విధంగా కృషిచేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, స్వీప్ నోడల్ అధికారి మధుసూదనరాజు, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, సంబందిత అధికారులు, తహశీల్దార్లు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ రూపశిల్పి అంబేద్కర్‌ను అవమానించడం బాధాకరం

**-అమిత్‌షా తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**-మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్22,(ప్రభాతవార్త):

పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బిజెపి హోంమంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కేవలం అంబేద్కర్ ను అవమానించడమే కాకుండా భారతదేశ ప్రజలకే అవమానకరం అన్నారు. ఇంతటి భయంకరమైన ప్రవర్తన ఉన్నప్పటికి బిజెపి నాయకత్వం పశ్చాత్తాపం చూపకపోగా సమర్థించుకోవడం భారతీయ ప్రజలను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ చర్య ఆర్ఎస్ఎస్ యొక్క చారిత్రక సైద్ధాంతిక చర్యను ప్రతిబింబిస్తుందన్నారు. కుల గణన వ్యతిరేకించడం ద్వారా బిజెపి దళిత వ్యతిరేక, రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని వెల్లడిస్తూ సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తుందన్నారు. అణిచివేతకు గురవుతున్న వారికి సాధికారత కల్పించకుండా భారతీయ సమాజంలో అత్యంత బలహీన



వర్గాలపై గణనతో కూడిన దాడిని ప్రారంభించినందుకు ప్రభుత్వాలు తప్పకుండా గుర్తుపెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ప్రతిఫలం చూపిస్తారన్నారు. న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి కట్టుబడి ఉన్న ప్రజాప్రతినిధులుగా రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి అంబేద్కర్ వారసత్వాన్ని కించపరిచే చర్యలకు బిజెపి పాల్పడుతుందన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## అమిత్‌షాను వెంటనే బర్తరఫ్‌చేయాలి

**-ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్‌చేసి క్షమాపణలు చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఆదివారం అంబేద్కర్ ఫోటోలు పట్టుకుని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీసీసీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపికి ఇప్పుడున్న రాజ్యాంగంమీద ఏమాత్రం గౌరవం లేదని,అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు రాజ్యసభ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహంగా ఉన్నారని తెలిసి దృష్టిమరల్చడానికి రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేశారని, పార్లమెంట్ తోపులాటలు



ఎంపీకి జరిగిన గాయాన్ని రాహుల్‌గాంధీ కారణమని కేసు పెట్టడం కాంగ్రెస్ పార్టీ ఎంపీలను రౌడీలుగా, గుండాలుగా ప్రజలముందు చూపెట్టడానికి మీడియాతో ఒకస్టైట్ క్రియేట్‌చేసి తమపై ఒకదుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పార్లమెంట్ సాక్షిగా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్‌చేసి, జాతికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.స్వతంత్ర సంస్థలైన సిబిఐ, ఈడీ, ఎన్నికల కమిషన్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తూ రాష్ట్రప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. రాజ్యాంగంకంటే సనాతనధర్మమే గొప్పది అనే దుష్ప్రచారానికి సంఘపరివార్‌ను మోడీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. బహుజనుల ఆశాజ్యోతి అయిన డాక్టర్ అంబేద్కర్‌ను తలుచుకుంటే ఏమొస్తుంది, దేవున్ని తలుచుకుంటే పుణ్యంవస్తుంది అంటూ అవాకులు చెవాకులు పేల్చిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా మాటల వెనుక ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా దాగి ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు. ప్రతిపక్షాలు ఎక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని అన్నిరంగాలలో విఫలమైందని విమర్శిస్తారో అనే భయంతోనే వారికి అనుకూలంగా పార్లమెంటు సమావేశాలు వాయిదాపడే విధంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజాధనాన్ని వృధాచేస్తూ దేశసంపద దోచుకుంటున్న ఆదాని, అంబానీలను ప్రోత్స హిస్తున్నారన్నారు.ఒక్క అంబేద్కర్ నే కాదు మహనీయులను ఎవరిని కించపరిచినా ఊరుకునేదే లేదని, రాబోయే రోజుల్లో దేశప్రజలు బిజెపిపార్టీకి, నాయకులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో శివరాజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముళ్ల సత్యనారాయణరెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

జనగామ టౌన్, డిసెంబరు22 (ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం ఆదివారం సందర్శించింది. ఈసందర్భంగా కళాశాలలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అకాడమిక్ ఆక్టివిటీస్, కోకరికులర్ యాక్టివిటీస్, విద్యార్థినిల ఆరోగ్యం, వసతి గృహాలు, భోజన సదుపాయాలు, ఇతర సదుపాయాలను రెండు రోజులపాటు పరిశీలించారు. ఈసందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులతో, తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి పలువిషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. మంచి కెరీర్ ఎంచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని పిలుపునిచ్చారు. న్యాక్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అరుణ పాల్టా, మెంబర్ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత, ఎస్.కుమార్, మెంబర్ డాక్టర్ మురుగేషన్ ఎస్, ఓఎస్డి నీరజాసింహా, ప్రిన్సిపల్ డాక్టర్ జి.సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బిందుమాధురి ఐక్యూఏసి డాక్టర్ ఏ.రజిత, ఏవో ఎంఏకాంబరం, అధ్యాపకబృందం, అధ్యాపకేతర బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.